


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




**తూరుపు వాకిట లోకేష్ దివిటీ**

- వివరాలు 3 లో.



# ధవళేశ్వరం బ్యారేజీకి కొత్త గేట్లు

- నేడు అమర్చే పనులను ప్రారంభించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- అనంతరం పోలవరం ప్రాజెక్టు పరిశీలన

అమరావతి(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవా రం ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలకు జీవనాడి ధవళేశ్వరం బ్యారేజీకి కొత్త గేట్ల ఏర్పాటు పనులను ప్రారంభించనున్నారు. బ్యారేజీకు ఉన్న 117 గేట్లను మార్చాల్సి రావడంతో వాటి స్థానాల్లో కొత్తవి ఏర్పాటు చేసేందుకు గేట్లను అమర్చే పనులకు శ్రీకారం చుట్టనున్నారు. కొత్త గేట్ల అమరికకు ప్రభుత్వం రూ.152.95 కోట్లు ఖర్చు చేయనుంది. పర్యటనలో భాగంగా సోమవారం ఉదయం 10.25 గంటలకు ఉండవల్లి నుంచి బయలుదేరి 11 గంటలకు వేమగిరి గ్రామానికి చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ వద్దకు చేరుకుంటారు. 11.25 గంటలకు ధవళేశ్వరం బ్యారేజీ నూతన గేట్ల ఏర్పాటు పనులను ప్రారంభిస్తారు. అనంతరం అక్కడి నుంచి ఆత్రేయపురం మండలం పిచ్చుకలంక గ్రామానికి 11.45 గంటలకు చేరుకుని రైతులతో సమావేశ మవుతారు. సుమారు గంట పాటు రైతులతో ముఖాముఖి నిర్వహించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 1.20 గంటలకు పోలవరం ప్రాజెక్టు వద్దకు చేరుకుంటారు. ఈసీఆర్ఎఫ్ గ్యాప్ 2 పనులు, పవర్ హౌస్ నిర్మా ణాన్ని పరిశీలిస్తారు. ఆ తర్వాత అధికారులతో సమీక్ష నిర్వహిస్తా రు. సాయంత్రం 5.20 గంటలకు పోలవరం ప్రాజెక్టు సందర్శన ముగించుకుని అమరావతికి చేరుకుంటారు.

## సర్ పూర్తయిన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు

- పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలి
- 15న కూటమి సమన్వయ సమావేశం
- టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు

ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) పూర్తయిన వెంటనే సెప్టెంబరు నెలాఖరులో లేదా అక్టోబరులో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశా రు. పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కూటమి పార్టీల రాష్ట్రస్థాయి సమన్వయ కమిటీ సమావేశాన్ని ఈ నెల 15న నిర్వహించాలని నిర్ణయించారు.

2



## మడకశిర బ్రాంచ్ కెనాల్ విస్తరణకు శ్రీకారం

- శంకుస్థాపన చేసిన మంత్రి నిమ్మల, బాలయ్య
- రూ.790 కోట్ల వ్యయంతో జరగనున్న పనులు

హిందూపురం, పెనుగొండ, మడకశిర నియోజకవర్గాల రైతులకు ఎంతో కీలకమైన మడకశిర బ్రాంచ్ కెనాల్ విస్తరణ పనులకు మంత్రి నిమ్మల రామానాయుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణతో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు. రూ.790 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఈ పనులు పూర్తయితే ఈ ప్రాంత రైతులకు సాగునీటి సమస్యలు గణనీ యంగా తగ్గనున్నాయి. పర్యటనలో భాగంగా బాలకృష్ణ హిందూ పూర్‌లో రూ.2.64 కోట్ల వ్యయంతో నిర్మించిన ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రాన్ని ప్రారంభించారు.



## పవన్‌కళ్యాణ్ కోలుకుంటున్నారు

- వైద్యులు ఫిజియోథెరపీ రెఫర్ చేశారు
- విశ్రాంతి అవసరమని సూచించారు
- పూర్తి ఆరోగ్యంతో మళ్లీ వస్తారు
- పరామర్శ అనంతరం సీఎం చంద్రబాబు

2

ముంబయి కోకిలాబెన్ ధీరుబాయ్ అంబానీ ఆస్పత్రిలో కుడి భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు పరామర్శించా రు. ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. శస్త్రచికిత్స చేసిన వైద్యులతోనూ మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రి వద్దనే మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ పవన్ కోలుకుంటున్నారు. ప్రజాక్షేత్రంలోకి సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి వస్తారని తెలిపారు. మూడువారాల పాటు వైద్యుల పర్య వేక్షణలో ఫిజియోథెరపీ అవసరమని వైద్యులు సూచించినట్లు తెలిపారు.





### గానకోకిల జానకమ్మకు సీఎం చంద్రబాబు నివాళి

గాన కోకిల, ప్రముఖ నేపథ్య గాయని ఎస్.జానకమ్మకు సీఎం చంద్రబాబు నివాళులర్పించారు. క్యాంప్ కార్యాలయంలో ఆదివారం జానకమ్మ చిత్రపటానికి పూలమాల వేసి భారతీయ సంగీత రంగానికి ఆమె అందించిన విశిష్ట సేవలను స్మరించు కున్నారు. తెలుగు నేలపై జన్మించిన జానకమ్మ ఆరు దశాబ్దాలకు పైగా తన అపూర్వ గానంతో కోట్లాది సంగీతాభి మానుల హృదయాలను గెలుచుకున్నారని పేర్కొన్నారు.

## వియత్నాం మృతుల తరలింపు వేగవంతం

- సహాయచర్యలపై సీఎం చంద్రబాబు సమీక్ష
- భారత ఎంబసీతో సమన్వయానికి ఆదేశం
- ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న కేంద్రమంత్రి




5

వియత్నాం పడవ ప్రమాద బాధితులకు అందుతున్న సహాయ సహకారంపై అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్షించారు. భౌతికకాయాల అప్పగింత, తరలింపు ప్రక్రియను అడిగి తెలు సుకున్నారు. అలాగే బాధితులు సురక్షితంగా స్వదేశానికి తిరిగి వచ్చే వరకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఏపీ భవన్ అధికారులను ఆదేశించారు. ఈ తరలింపు ప్రక్రియపై అక్కడి భారత ఎంబసీతో సమన్వయం చేసుకోవాలని సూచనలు చేశారు. మరోవైపు భౌతికకాయాలను వీలైనంత త్వరగా స్వస్థలా లకు చేర్చేందుకు ప్రక్రియను వేగవంతం చేసినట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు.

## సర్ పూర్తయిన వెంటనే

# స్థానిక సంస్థల ఎన్నికలు

- పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలి
- 15న కూటమి సమన్వయ సమావేశం
- టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి(చైతన్యరథం): ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరం (సర్) పూర్తయిన వెంటనే.. సెప్టెంబరు నెలాఖరులో లేదా అక్టోబరులో స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని, పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంచేశారు. కూటమి పార్టీల రాష్ట్రస్థాయి సమన్వయ కమిటీ సమావేశాన్ని ఈ నెల 15న నిర్వహించాలని నిర్ణయించారు. జోనల్, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలోనూ సమన్వయ సమావేశాలు జరగాలని సూచించారు. పార్టీ ఇన్‌చార్జులు లేని నియోజకవర్గాలకు త్వరలో నియమిస్తామని, కొత్త వారు కూడా కూటమి శ్రేణులతో కలిసి నడవాలని తెలిపారు. పార్టీ ముఖ్యనేతలు, జోనల్ కోఆర్డినేటర్లతో కాన్ఫరెన్స్‌లో సామాజిక మాధ్యమాల వేదికగా వైకాపా దుష్ప్ర దారాన్ని తిప్పికొట్టడం, సర్, పార్టీ బలోపేతం, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంపై దిశానిర్దేశం చేశారు. రాయలసీమలో అభివృద్ధి, కొత్త పరిశ్రమలు,ఉపాధి అవకాశాలపై రాయలసీమ రైజింగ్ పేరుతో ప్రచారం చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యేలకు రీఓరియెంటేషన్ అవసరమని, ఆగస్టులో రెండు రోజుల వర్క్‌షాప్ నిర్వహిస్తామని తెలిపారు. సామాజిక మాధ్యమాలను దుష్ప్రచారానికి, విద్వేష రాజకీయాలకు వేదికగా మారుస్తూ అశాంతిని రేకెత్తించేందుకు గొడ్డలిపార్టీ చేస్తున్న ప్రయత్నాలను కూటమి పార్టీల శ్రేణులు తిప్పికొట్టాలని సూచించారు.

## ఆర్చరీ క్రీడాకారులకు సీఎం అభినందన




అమరావతి(చైతన్యరథం): మాడ్రిడ్‌లో జరిగిన ఆర్చరీ ప్రపంచకప్ 4వ దశలో మహిళల కాంపౌండ్ టీమ్ ఈవెంట్‌లో రజత పతకం సాధించిన జ్యోతి సురేఖ వెన్నం, పృథిక ప్రదీప్, చికితా తానిపర్తిలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జ్యోతి సురేఖ వెన్నంను ప్రత్యేకంగా అభినందిస్తూ అంతర్జాతీయ వేదికపై ఆమె కనబరుస్తున్న అద్భుతమైనప్రతిభ మన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యువ క్రీడాకారులకు స్ఫూర్తినిస్తుందని ప్రశంసించారు. అపెక్స్ 2036 ద్వారా ఆంధ్రప్రదేశ్, భారత దేశానికి కీర్తిని తెచ్చిపెట్టే ఆమెలాంటి మరెందరో ఛాంపియన్‌లను ప్రోత్సహించడానికి మేము కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో టీమ్ ఇండియా నిరంతర విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# పవన్‌కళ్యాణ్ కోలుకుంటున్నారు

- మూడువారాల ఫిజియోథెరపీ రెఫర్ చేశారు
- విశ్రాంతి అవసరమని సూచించాను
- పూర్తి ఆరోగ్యంతో మళ్లీ ప్రజాసేవలోకి వస్తారు
- పరామర్శ అనంతరం సీఎం చంద్రబాబు



ముంబయి(చైతన్యరథం): ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ కుడి భుజానికి ముంబయిలోని కోకిలాబెన్ ధీరుబాయ్ అంబానీ ఆస్పత్రిలో శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తిఅయింది. ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయనను పరామర్శించారు. ఆయనతోపాటు మంత్రులు నారాయణ,అనగాని సత్యప్రసాద్ ఉన్నారు. సీఎం వచ్చే సమయానికి ఆస్పత్రిలోనే ఉన్న మంత్రి,జనసేనపార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, రాజ్యసభ సభ్యులు లింగమనేని రమేష్ తదితరులు వైద్యుల పర్యవేక్షణలో ఉన్న పవన్‌కళ్యాణ్ వద్దకు చంద్రబాబును తీసుకుని వెళ్లారు. పవన్‌కళ్యాణ్‌తో ప్రత్యేకంగా మాట్లాడి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకుని పరామర్శించారు. ఆయన సతీమణి అన్నా కొణిదలతోనూ మాట్లాడారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. శస్త్రచికిత్స చేసిన వైద్యులతోనూ మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రి వద్దనే మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. 'ప్రజాక్షేత్రంలోకి ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నూతనోత్సాహంతో, సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి వస్తారు..ఆయనకు చాలా కీలకమైన శస్త్రచికిత్స జరిగిందని తెలిపారు. మూడున్నర గంటలపాటు అత్యున్నత వైద్యుల బృందం విజయవంతంగా ఆపరేషన్ పూర్తి చేశారు. ఏళ్ల తరబడి ఉన్న తీవ్రమైన గాయాన్ని ఆయన ప్రజాసేవలో నిమగ్నమై నిర్లక్ష్యంచేశారు. ఇప్పుడు శస్త్రచికిత్స విజయవంతం కావడంతో ఆయన పూర్తిగా కోలుకుంటున్నారని చెప్పారు. కుడి భుజానికి ఆపరేషన్ విజయవంతం అయింది. దాని తర్వాత వైద్యుల పర్యవేక్షణ, ఫిజియోథెరపీ వంటివి ఉంటాయి. మూడు వారాలపాటు వైద్యుల పర్యవేక్షణల ఫిజి యోథెరపీ చేయడం వల్ల భుజానికి ఉన్న సమస్య పరిష్కారం అవుతుంది. రెండో భుజానికి కూడా సమస్య ఉందని వైద్యులు తెలిపారు. కుడి భుజానికి ఉన్న సమస్య తీరిన తర్వాత ఆరు నెలలు వేచి చూసి మళ్లీ వైద్యులు పరీక్షలు చేస్తారు. అప్పుడు ఎడమ భుజానికి ఆపరేషన్ అవసరం అవుతుందా? లేక ఫిజియోథెరపీతో పరిష్కారం అవుతుందా అన్నది తేలుతుంది. పవన్‌కళ్యాణ్ మునుపటి ఉత్సాహంతో పూర్తి ఆరోగ్యంతో మళ్లీ ప్రజాసేవలోకి తిరిగివస్తారు. ఆయన ఆరోగ్యం ప్రస్తుతం చాలా నిలకడగా ఉంది. వైద్యుల పర్యవేక్షణ కొనసాగుతోందని చెప్పారు.







# ఇంద్రకీలాద్రిపై పోటెత్తిన భక్త జనం

విజయవాడ(చైతన్యరథం): ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు ఆదివారం భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. సెలవు నేపథ్యంలో ఉదయం 9 గంటల నుంచే ఆలయానికి భక్తుల రద్దీ క్రమంగా పెరిగింది. భక్తులు భారీగా తరలిరావడంతో సాధారణ భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పించేందుకు అధికారులు ఉదయం 10:30 గంటల నుంచి అంతరాలయ దర్శనాలను తాత్కాలికంగా నిలిపివేశారు. అలాగే ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు అన్నిరకాల వీఐపీ దర్శనాలను పూర్తిగా రద్దు చేశారు. దీనివల్ల క్యూలైన్లలోని సామాన్య భక్తులు అమ్మవారిని అత్యంత వేగంగా, సులభంగా దర్శించుకున్నారు. నూతన నీటి సరఫరా విధానానికి భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని సరికొత్త నీటి సరఫరా విధానాన్ని ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు. క్యూలైన్లలోని భక్తుల వద్దకే నేరుగా సరికొత్త మొబైల్ వాటర్ క్యాన్ల (సంచార నీటి డబ్బాల) ద్వారా చల్లని తాగునీటిని ఆలయ సిబ్బంది అందజేశారు. అలాగే ఆలయ పరిసరాల్లో నిరంతరాయంగా ఉచిత ప్రసాదం, అన్నదానం విరివిగా పంపిణీ చేశారు.

చైతన్యరథం



వేట వేరు.. వారధి నిర్మాణం వేరు! వేటగాడు దొరికింది పట్టుకుని వెనుదిరుగుతాడు; వారధి నిర్మాత తరాలపాటు నిలిచే కట్టడానికి పునాదులు వేస్తాడు. ఏపీ మంత్రి నారా లోకేష్ వారంపాటు సాగించిన దక్షిణ కొరియా పర్యటన రెండో కోవకు చెందిందే! బంగాళాఖాతానికీ కొరియా జలసంధికీ మధ్య ఆర్థిక, సాంస్కృతిక, మానవ వనరుల శాశ్వత వారధికి ఆయన శ్రీకారం చుట్టారు. వారంలో 50కి పైగా దిగ్గజ సంస్థలతో భేటీలు.. ఎల్జీ, హ్యుందయ్, శాంసంగ్ సానుకూల హామీలు.. బుసాన్‌లో 'అపెక్స్-కొరియా' శాశ్వత వేదిక! ఆ వేగానికి అబ్బురపడిన కొరియన్లు ఇచ్చిన 'పల్లి పల్లి మంత్రి' బిరుదు ఏ అవార్డుకూ తీసిపోనిది. హైటెక్ తండ్రి వారసత్వానికి కొత్త అధ్యాయం రాస్తున్న ఈ యువనేత యాత్ర.. స్వర్ణాంధ్ర స్వప్న సాకారానికి మైలురాయి!

- మహాదేవ

# తూరుపు వాకిట లోకేష్ దివిటీ

వేటగాడు అడవికెళ్తాడు. వేట ముగించుకుని వెనుదిరుగుతాడు. కానీ వారధి నిర్మాత.. -నదికి ఇరువైపులా పునాదులు తవ్వుతాడు. తరాలపాటు నిలిచే కట్టడాన్ని లేపుతాడు. ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ వారంపాటు దక్షిణ కొరియా పర్యటనను నిశితంగా గమనిస్తే స్పష్టమయ్యేదిదే. యువనేత చేసింది కేవలం పెట్టుబడుల వేట కాదు; బంగాళాఖాతానికీ కొరియా జలసంధికీ మధ్య ఆర్థిక, సాంస్కృతిక, మానవ వనరుల శాశ్వత వారధి నిర్మాణానికి శ్రీకారం చుట్టడం. అదే -బుసాన్ నగరంలో ఆవిష్కృతమైంది. కొరియా మెరైన్ ఎక్విప్‌మెంట్ అసోసియేషన్ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో లోకేష్ ఉపన్యాసం రాష్ట్ర మంత్రిదిగా చూడలేం.. ఒక సముద్ర వాణిజ్య దార్శనికుడిదిగా చూడాలి. 1,053 కిలోమీటర్ల సుదీర్ఘ తీరరేఖ. ఏటా 33కోట్ల టన్నులకు పైగా సరుకు రవాణా సామర్థ్యం. నిర్మాణంలో ఉన్న నాలుగు గ్రీన్‌ఫీల్డ్ పోర్టులు. లక్ష ఎకరాలు దాటిన పారిశ్రామిక ల్యాండ్ బ్యాంక్. ఈ బలాలన్నింటినీ ఏకసూత్రంగా అల్లుతూ ఏపీని 'భారత సముద్ర వాణిజ్య ముఖద్వారం'గా లోకేష్ ప్రతిపాదించిన తీరు చూసినవారికి, దశాబ్దాల క్రితం హైదరాబాద్‌ను ప్రపంచపటంపై నిలిపిన విజనరీ చంద్రబాబు 2.0 వెర్షన్ కళ్లముందు నిలిచాడనిపించడం అతిశయోక్తి కాదు. రూ.30 వేల కోట్ల అంచనాతో రూపుదిద్దుకుంటున్న దుగరాజపట్నం షిప్‌బిల్డింగ్ క్లస్టర్‌లో మెరైన్ ఇంజిన్లు, ప్రొపల్షన్ వ్యవస్థలు, నావిగేషన్ పరికరాల తయారీకి ప్రపంచ నౌకా నిర్మాణ రంగపు మేటి దేశమైన కొరియా సంస్థలను ఆహ్వానించడం -సరైన అతిథిని సరైన విందుకు పిలవడమే! అంతటితో ఆగలేదు. ఏపీ-కొరియా ఇన్వెస్ట్‌మెంట్ డెస్క్, రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో కొరియన్ భాషా కేంద్రాలు, కొరియన్ సాంస్కృతిక కేంద్రం, విశాఖపట్నం-బుసాన్ నగరాల మధ్య భాగస్వామ్యం, రెండు ప్రాంతాల నడుమ ప్రత్యక్ష విమాన అనుసంధానం, ఏటా జరిగే ఏపీ-కొరియా ఆర్థిక భాగస్వామ్య చర్చలు.. ఇలా ఒకదాని వెంట ఒకటిగా ఆయన తెరపైకి తెచ్చిన దీర్ఘకాలిక ప్రతిపాదనలు గమనిస్తే యాత్ర పరిధి, భవిష్యత్ విస్తృతి బోధపడుతుంది. పెట్టుబడిదేముంది ఒక్క ఎంవోయూతో వస్తుంది; కానీ భాష, సంస్కృతి, విద్య, ప్రయాణం అనే నాలుగు స్తంభాలపై నిలిచే బంధం తరాలపాటు ఫలిస్తుంది. వాణిజ్యం.. వారధిపై నడిచే బండి మాత్రమే; కానీ, వారధి లేకుండా బండి వృధా. ఈ మౌలిక సత్యాన్ని గుర్తెరిగి పునాదులనుంచి పని మొదలుపెట్టిన లోకేష్ దూరదృష్టి, ఆయన వయసుకు మించిన రాజనీతిజ్ఞతకు అద్దంపట్టేదే! అసలు ఈ పర్యటన పుట్టుకే విశేషం.. రాష్ట్రంతో ద్వైపాక్షిక, వాణిజ్య సహకార ప్రాధాన్యతను గుర్తించిన దక్షిణ కొరియా విదేశాంగ మంత్రిత్వ శాఖ స్వయంగా అధికారిక ఆహ్వానం పంపింది. మనం తలుపు తట్టడం కాదు, అవతలి వారే తలుపు తెరిచి స్వాగతం పలకడాన్ని ఇక్కడ ప్రస్తావించక తప్పదు. దౌత్య ప్రపంచంలో దీని విలువ వెలకట్టలేనిది. ఆ గౌరవానికి తగ్గట్టే వారం రోజులూ క్షణం తీరిక లేకుండా పరుగులు తీసిన లోకేష్ వేగానికి అబ్బురపడిన కొరియన్ ప్రతినిధులు ఆయనకు 'పల్లి.. పల్లి మంత్రి' అని ముద్దుపేరు పెట్టారు. కొరియన్ భాషలో 'పల్లి పల్లి' అంటే 'త్వరగా.. త్వరగా!' వేగాన్ని జాతీయతత్వంగా మలచుకుని ప్రపంచాన్ని జయించిన జాతినుంచి వచ్చిన ఈ బిరుదు -ఏ అవార్డుకూ తీసిపోని అసలు సిసలు గుర్తింపు!!

ఈనెల 5 నుంచి 11 వరకు సాగిన లోకేష్ యాత్ర పుటలు తిరగేస్తే, ప్రతి రోజూ ఒక పాఠం; ప్రతి భేటీ ఒక పథకం. సియోల్‌లో తెలుగు ప్రవాసులతో ఆత్మీయ సమావేశంతో పర్యటనకు శ్రీకారం చుట్టడంలోనే ఒక సందేశం ఉంది. ఏ దేశంలోనైనా మన బలమైన రాయబారులు అక్కడ స్థిరపడిన మన వాళ్లే. అదే రోజు భారత రాయబారి గౌరంగలాల్ దాస్‌తో సమావేశమై.. కొరియా ప్రాధాన్యతారంగ పరిశ్రమలను ఏపీకి రప్పించడంలో దౌత్య చొరవ చూపాలని కోరుతూ రాష్ట్ర విజన్‌ను ఆవిష్కరించారు లోకేష్. అటు దౌత్యవేత్తలు, ఇటు వాణిజ్యవేత్తలు -రెండు తీగలనూ ఏకకాలంలో మీటిన ఈ సమన్వయమే పర్యటనకు సంపూర్ణత తెచ్చింది. వారం రోజుల్లో 50కి పైగా కార్పొరేట్ సంస్థల అత్యున్నత నాయకత్వంతో ముఖాముఖి అంటే సగటున రోజుకు ఏడెనిమిది కీలక భేటీలు! ఇందులో ఎల్జీవంటి అంతర్జాతీయ దిగ్గజం తన ప్రధాన కార్యాలయానికి ప్రత్యేకంగా ఆహ్వానించి, ఉన్నతస్థాయి బృందంతో గౌరవ విందు ఇవ్వడం అరుదైన ఘట్టం. కార్పొరేట్ ప్రపంచంలో ఇలాంటి మర్యాదలు ఊరికే జరగవు; అవి నమ్మకానికి పెట్టే పునాది రాళ్లు. ఎల్జీతోపాటు హ్యుందయ్, శాంసంగ్, బీఎన్‌కే ఫైనాన్షియల్‌వంటి దిగ్గజాలు తమ అత్యున్నత నాయకత్వంతో సంప్రదించి ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదనలను పరిశీలిస్తామని హామీ ఇవ్వడం శ్రమకు దక్కిన తొలి ఫలంగా చూడాలి. బుసాన్‌లో ఏపీఈడీబీ ఆధ్వర్యంలో 'అపెక్స్-కొరియా' పేరిట ప్రారంభమైన పెట్టుబడిదారుల సహాయక, అనుసంధాన విభాగం.. లోకేష్ ముందుచూపుతో ఏర్పాటు చేసిన శాశ్వత చిరునామా. పర్యటనలు ముగుస్తాయి, ఫొటోలు పాతబడతాయి.. కానీ ఇలాంటి వ్యవస్థాగత యంత్రాంగాలే బంధాన్ని సజీవంగా ఉంచుతాయి. కొరియన్ పెట్టుబడిదారులకు ఏక గవాక్ష వారధిగా పనిచేసే ఈ సెల్, శ్రీసిటీ పరిసరాల్లో ఇప్పటికే వేళ్లూనుకున్న 40కి పైగా కొరియన్ కంపెనీలకు 'ఆఫ్టర్ కేర్' సేవలందించనుంది. కొత్త అతిథిని ఆహ్వానించడం ఒక కళ అయితే, ఇంట్లో ఉన్న అతిథిని సంతృప్తిగా ఉంచడం అంతకుమించిన కళ. సంతృప్తి చెందిన పెట్టుబడిదారుడే అత్యుత్తమ బ్రాండ్ అంబాసిడర్ అన్న సూత్రాన్ని లోకేష్ శిరోధార్యంగా భావిస్తున్నారని ఈ ఏర్పాటు చెబుతోంది. దానికి సజీవ సాక్ష్యం 'కియా'. అనంతపురం మెట్ట నేలపై అడుగుపెట్టిన కేవలం రెండేళ్లలోనే ఉత్పత్తి ప్రారంభించి ప్రపంచాన్నిఅబ్బురపరిచిన ఆ కొరియన్ దిగ్గజపు విజయగాథను లోకేష్ ప్రతి వేదికపైనా ఉదహరించడం వ్యూహాత్మక అడుగు. సొంత దేశపు కంపెనీ అనుభవం కంటే బలమైన ప్రచారపత్రం ఏముంటుంది? దీనికితోడు కూటమి ప్రభుత్వపు "త్రీ ఎస్" నమూనా (స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్), పారదర్శక పాలన, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, వేగవంతమైన అనుమతుల విధానాలపై లోకేష్ ఇచ్చిన ప్రజెంటేషన్లు కొరియా మీడియాను,దిగ్గజ సంస్థలను ఫిదాచేశాయి. కొరియా విదేశాంగశాఖ రాజకీయ వ్యవహారాల ఉప మంత్రి సిసిలియా చుంగ్‌తో సమావేశమై,మారుతున్న భౌగోళిక రాజకీయ వాతావరణంలో ఆంధ్రప్రదేశ్ సురక్షితమైన, స్థిరమైన, విశ్వసనీయ తయారీ కేంద్రంగా నిలుస్తుందని భరోసానివ్వడం.. యాత్రలో దౌత్య శిఖరం. కోట్రా దక్షిణాసియా విభాగాధిపతి క్యుంగ్‌హూన్ కిమ్.. లోకేష్ బృందానికి 'హ్యాట్సాఫ్' అంటూ బహిరంగ ప్రశంసలు కురిపించడంతో ఈ పర్యటన సాఫల్యానికి కొరియా వైపునుంచే అధికారిక ముద్ర పడినట్లయింది.

నిజానికి కొరియాతో ఈ బంధంలో ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులకు మించిన పాఠమొకటి దాగి ఉంది. అదే -'హాన్ నది అద్భుతం'! యుద్ధం మిగిల్చిన బూడిద కుప్పలనుంచి, ప్రపంచంలోని నిరుపేద దేశాల్లో ఒకటిగా ఉన్న స్థితి నుంచి, కేవలం మూడు నాలుగు దశాబ్దాల్లో సాంకేతిక అగ్రరాజ్యంగా ఎదిగిన దక్షిణ కొరియా ప్రస్థానాన్ని ప్రపంచం ఆ పేరుతో కీర్తిస్తుంది. విభజనతో రాజధానిని, ఆదాయ వనరులను కోల్పోయి శూన్యంనుంచి ప్రయాణం మొదలుపెట్టిన ఏపీకి ఆ గాథ కేవలం స్ఫూర్తి కాదు, మార్గదర్శ ముఖచిత్రం! హాన్ నది ఒడ్డున జరిగిన అద్భుతం కృష్ణా, గోదావరి తీరాల్లో పునరావృతం కాకూడదన్న నియమమేమీ లేదు; కావాల్సిందల్లా అక్కడి తరహా పట్టుదల, వేగం, ప్రపంచంతో చేయి కలిపే తెగువ. ఆ మూడింటినీ ఈ పర్యటనలో లోకేష్ పుష్కలంగా ప్రదర్శించారు. మరోవైపు ఈ విజయగాథను రాష్ట్ర రాజకీయ నేపథ్యంలో పెట్టి చూస్తే దీని విలువ మరింత ప్రస్ఫుటమవుతుంది. ప్రధాన ప్రతిపక్షం, దాని అధినేత ఆరోపణల రాజకీయాలు, కుట్ర కథనాలతో కాలక్షేపం చేస్తున్న వేళ -ఆ రొదవైపు కన్నెత్తయినా చూడకుండా, రాష్ట్రాభివృద్ధికి కంకణంకట్టుకుని ఖండాంతరాలు దాటుతున్న లోకేష్ శైలి యువతను ఆకట్టుకుంటోంది. 20లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యం దిశగా ఆయన సాగిస్తున్న ఈపరుగు హర్షణీయమన్న భావన రాష్ట్ర యువతరం నుంచి బలంగా వినిపిస్తోంది. బురద జల్లే చేతులకూ, భవనం కట్టే చేతులకూ మధ్య తేడాను ప్రజలు గమనిస్తూనే ఉంటారు; విమర్శకు విమర్శ కాదు, ఫలితమే జవాబు అన్న పరిణత రాజనీతిని యువ నాయకుడు ఆచరణలో చూపు తుండటం రాష్ట్ర రాజకీయ సంస్కృతికే మేలిమలుపు. ప్రపంచ సరఫరా గొలుసులు ఒకే దేశంపై ఆధారపడటం ప్రమాదకరమని గుర్తించి ప్రత్యామ్నాయ గమ్యస్థానాల కోసం అన్వేషిస్తున్న ఈ చారిత్రక సంధి కాలం -సిద్ధంగా ఉన్నవారికి సువర్ణావకాశం! స్థిరమైన విధానాలు, యువ మానవ వనరులు, తీరప్రాంత అనుకూలతలు ఉన్న ఏపీ సరైన సమయంలో సరైన తలుపులు తడుతోందని ఈ కొరియా యాత్ర నిరూపించింది.

అలాగని విజయోత్సవాలకు ఇది సమయం కాదు. హామీలు అవగాహన ఒప్పందాలుగా, ఒప్పందాలు శంకుస్థాపనలుగా, శంకుస్థాపనలు పొగలుగక్కే ఫ్యాక్టరీలుగా, ఆ ఫ్యాక్టరీలు లక్షల కుటుంబాల కడుపు నింపే కేంద్రాలుగా పరిణమించినప్పుడే ఈ వారధిపై నిజమైన రాకపోకలు మొదలైనట్టు! అందుకు అపెక్స్-కొరియా సెల్ అలంకారప్రాయం కాకుండా అనుక్షణం పనిచేయాలి; ప్రతి హామీపైనా నిరంతర అనుసరణ సాగాలి. వేగానికి నిలకడ తోడైనప్పుడే 'పల్లి పల్లి' ప్రశంస శాశ్వత కీర్తి కిరీటమవుతుంది. పాతికేళ్ల క్రితం 'హైటెక్ సీఎం'గా తండ్రి ప్రపంచ వేదికలపై తెలుగు జెండా ఎగరేస్తే, నేడు 'పల్లి పల్లి మంత్రి'గా తనయుడు ఆ వారసత్వానికి కొత్త అధ్యాయం రాస్తున్నాడు. దుగరాజపట్నం ఒడ్డున రేపు నిర్మాణమయ్యే ప్రతి నౌకా, శ్రీసిటీలో వెలిగే ప్రతి కొరియన్ ఫ్యాక్టరీ దీపమూ, విశాఖ-బుసాన్ మధ్య ఎగిరే తొలి విమానమూ -ఈ వారం రోజుల వారధి నిర్మాణ యజ్ఞానికి సాక్షులుగా నిలుస్తాయనడంలో సందేహాలు అక్కర్లేదు. సముద్రాలను కలిపేది ఓడలు కాదు, సంకల్పాలని నిరూపించిన లోకేష్ యాత్ర -స్వర్ణాంధ్ర స్వప్న సాకారంలో మైలురాయిగా చరిత్రకెక్కడం ఖాయం!!



చైతన్యరథం





## యాత్ర ఒక్క చూపులో..

*పర్యటన కాలం:* జులై 5 -11 (వారం రోజులు)
*ఆహ్వానం:* దక్షిణ కొరియా విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారిక ఆహ్వానం మేరకు..
*భేటీలు:* 50కి పైగా కార్పొరేట్ దిగ్గజ సంస్థల ఉన్నత నాయకత్వంతో ముఖాముఖి.
*కలిసిన దిగ్గజాలు:* ఎల్జీ, హ్యుందయ్,శాంసంగ్,బీఎన్కే ఫైనాన్షియల్, హ్యోసంగ్ గ్రూప్.
*కీలక ఘట్టం:* బుసాన్‌లో 'అపెక్స్-కొరియా' ఇన్వెస్టర్ ఫెసిలిటేషన్ సెల్ ప్రారంభం.
*ప్రధాన ప్రజెంటేషన్:* రూ.30 వేల కోట్ల దుగరాజపట్నం షిప్‌బిల్డింగ్ క్లస్టర్.
*కీలక ప్రతిపాదనలు:* ఏపీ-కొరియా ఇన్వెస్ట్‌మెంట్ డెస్క్; వర్సిటీల్లో కొరియన్ భాషా కేంద్రాలు; కొరియన్ సాంస్కృతిక కేంద్రం; విశాఖ-బుసాన్ భాగస్వామ్యం; ప్రత్యక్ష విమాన అనుసంధానం.
*ముగింపు:* సీఐఐ ఆధ్వర్యంలో సియోల్‌లో పెట్టుబడిదారుల రోడ్ షో
*లక్ష్యం:* 2030నాటికి భారత్-కొరియా 50 బిలియన్ డాలర్ల వాణిజ్యంలో ఏపీకి కీలక వాటా.

# కొరియాతో ఏపీ బిగి కౌగిలి

*ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ వారంపాటు సాగించిన దక్షిణ కొరియా పర్యటన రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి కొత్త బాటలు వేసింది. కొరియా విదేశాంగ శాఖ అధికారిక ఆహ్వానం మేరకు జరిగిన యాత్రలో ఎల్జీ, హ్యుందయ్, శాంసంగ్ సహా 50కి పైగా దిగ్గజ సంస్థల అత్యున్నత నాయకత్వంతో లోకేష్ భేటీ అయ్యారు. దుగరాజపట్నం షిప్‌బిల్డింగ్ క్లస్టర్‌లో పెట్టుబడులకు ఆహ్వానం, బుసాన్‌లో 'అపెక్స్-కొరియా' పెట్టుబడిదారుల సహాయక విభాగం ఏర్పాటు, విశాఖ-బుసాన్ భాగస్వామ్య ప్రతిపాదన ఈ పర్యటనలో కీలక ముందడుగులు. లోకేష్ వేగానికి అబ్బురపడిన కొరియన్ ప్రతినిధులు ఆయనను 'పల్లి పల్లి మంత్రి' (త్వరగా త్వరగా) అని అభివర్ణించడం విశేషం. 20 లక్షల ఉద్యోగాల లక్ష్యం దిశగా ఈ యాత్ర కీలక మైలురాయిగా నిలవనుంది.*

- మహాదేవ



### కొత్త అధ్యాయం

"కొరియాతో విజయవంతమైన భాగస్వామ్యంలో కొత్త అధ్యాయం లిఖించేందుకు ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉంది. మా ప్రభుత్వం కేవలం ఎంఓయూలపై సంతకాలు చేసి ఊరుకోదు. ప్రపంచ పెట్టుబడిదారులతో దీర్ఘకాలం నిలిచే బంధాలను నిర్మించడమే మా విధానం"

- సియోల్‌లోని సీఐఐ రోడ్ షోలో నారా లోకేష్



### మూడు అధ్యాయాల ప్రస్థానం:

"ఏపీ-కొరియా భాగస్వామ్యపు తొలి అధ్యాయాన్ని ఆటోమొబైల్ రంగం రాసింది. రెండో అధ్యాయాన్ని ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం తీర్చిదిద్దుతోంది. నా ఈ పర్యటనతో ఇక మూడో అధ్యాయం మరింత విస్తృతం కాబోతోంది"

- ఐటీ మంత్రి నారా లోకేష్



### "త్రీ ఎస్" మంత్ర

"ఆంధ్రప్రదేశ్ విజయం మూడు మౌలిక సూత్రాలపై నిర్మితమైంది. స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్. భూమి గుర్తింపు నుంచి అనుమతులు, విస్తరణ, నిర్వహణ దాకా ప్రాజెక్టు జీవితకాలమంతా ఈడీబీ పెట్టుబడిదారుకు అండగా నిలుస్తుంది"

- ఐటీ మంత్రి నారా లోకేష్







### నమ్మదగిన నేస్తం

"మారుతున్న అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ వాతావరణంలో, సరఫరా గొలుసులను వైవిధ్యపరచుకోవాలని కంపెనీలు చూస్తున్న ఈ తరుణంలో -ఆంధ్రప్రదేశ్ సురక్షితమైన, స్థిరమైన, విశ్వసనీయమైన తయారీ, ఎగుమతి కేంద్రంగా అవతరించింది"

- కొరియా ఉప మంత్రి సిసిలియా చుంగ్‌తో భేటీలో నారా లోకేష్



### సముద్ర వాణిజ్య ముఖద్వారం

"దేశంలోనే రెండో అతిపెద్ద తీరరేఖ, విశాఖ-కృష్ణపట్నం వంటి లోతైన ఓడరేవులు, రాబోతున్న నాలుగు గ్రీన్‌ఫీల్డ్ పోర్టులతో -భారత మార్కెట్‌కే కాదు, మధ్యప్రాచ్యం, ఆఫ్రికా, యూరప్ ఎగుమతులకూ ఏపీ మీకు అత్యంత చౌకైన ముఖద్వారం"

- ఐటీ మంత్రి నారా లోకేష్



### 50 బిలియన్ డాలర్ల స్వప్నం

"భారత్-కొరియా సహకారం నేడు వాణిజ్యాన్ని దాటి సెమీకండక్టర్లు, కృత్రిమ మేధ, నౌకా నిర్మాణం, క్లీన్ ఎనర్జీ, విశ్వసనీయ సరఫరా గొలుసుల్లోకి విస్తరించింది. 2030 నాటికి 50 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్య లక్ష్యాన్ని అధిగమిస్తామన్న నమ్మకం నాకుంది -అందులో ఏపీదే కీలక పాత్ర"

- ఐటీ మంత్రి నారా లోకేష్

### భవిష్యత్ పరిశ్రమల పిలుపు

"190 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ, ఏటా 21 బిలియన్ డాలర్ల ఎగుమతులు, నైపుణ్య మానవ వనరులు మా బలం. సెమీకండక్టర్లు, డేటా సెంటర్లు, గ్రీన్ హైడ్రోజన్, బ్యాటరీ తయారీ వంటి రేపటి పరిశ్రమలను మేం నేడే నిర్మిస్తున్నాం"

- ఐటీ మంత్రి నారా లోకేష్

### అపెక్స్-కొరియా భరోసా (బుసాన్)

"కొరియన్ పెట్టుబడిదారులకూ ఏపీ ప్రభుత్వానికీ మధ్య అపెక్స్-కొరియా సెల్ ఏక గవాక్ష వారధిగా పనిచేస్తుంది. కొత్తగా వచ్చేవారికి దారి చూపడమే కాదు -ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న కొరియన్ కంపెనీలకు 'ఆఫ్టర్ కేర్' సేవలూ అందిస్తుంది."

- ఐటీ మంత్రి నారా లోకేష్

## 'పల్లి.. పల్లి' - బిరుదు వెనుక కథ

కొరియన్ భాషలో ఎక్కువగా వినిపించే మాట -'పల్లి పల్లి' అంటే 'త్వరగా.. త్వరగా' అని అర్థం. యుద్ధం మిగిల్చిన శిథిలాలనుంచి కేవలం మూడు దశాబ్దాల్లో సాంకేతిక అగ్రరాజ్యంగా ఎదిగిన దక్షిణ కొరియా విజయ రహస్యమంతా ఈ రెండు మాటల్లోనే ఉందంటారు. వేగమే ఊపిరిగా బతికే ఆ జాతి ప్రతినిధులు -వారం రోజులూ క్షణం తీరిక లేకుండా, రోజుకు ఏడెనిమిది కీలక భేటీలతో దూసుకెళ్లిన లోకేష్‌ని చూసి ముచ్చటపడి పెట్టిన ముద్దుపేరు.. 'పల్లి పల్లి మంత్రి'! కోట్రా దక్షిణాసియా విభాగాధిపతి క్యుంగ్‌హూన్ కిమ్ సైతం లోకేష్ బృందానికి 'హ్యాట్సాఫ్' అంటూ బహిరంగ ప్రశంసలు కురిపించారు. వేగానికి పెట్టింది పేరైన కొరియన్ల నుంచే 'వేగం' అన్న బిరుదు అందుకోవడం -ఏ అవార్డుకూ తీసిపోని గుర్తింపు!

## కియా టు హ్యోసంగ్ - ఏపీలో కొరియా అడుగుజాడలు

ఆంధ్రప్రదేశ్-కొరియా బంధం నిన్నమొన్నటిది కాదు; అది ఏళ్లుగా ఫలాలిస్తున్న అనుబంధం.

*కియా అద్భుతం:* అనంతపురం మెట్ట నేలపై అడుగుపెట్టిన కేవలం రెండేళ్లలోనే ఉత్పత్తి ప్రారంభించి, కొరియన్ దిగ్గజం 'కియా' ప్రపంచాన్ని అబ్బురపరిచింది. ఏపీ 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'కు ఇది సజీవ సాక్ష్యం. కొరియా వేదికలపై లోకేష్ ప్రతి ప్రసంగంలోనూ మెరిసిన విజయగాథ ఇదే.

*శ్రీసిటీ కేంద్రంగా:* శ్రీసిటీ పరిసరాల్లో ఇప్పటికే 40కి పైగా కొరియన్ కంపెనీలు కార్యకలాపాలు సాగిస్తున్నాయి. వీటికి 'ఆఫ్టర్ కేర్' భరోసానిస్తూ, కొత్తవారికి దారి చూపేందుకే బుసాన్‌లో 'అపెక్స్-కొరియా' సెల్ ఏర్పాటైంది.

*కుప్పం కొత్త కథ:* కుప్పంలో రూ.900 కోట్లతో ఫుట్‌వేర్ తయారీ ప్రాజెక్టు చేపడుతున్న హ్యోసంగ్ గ్రూప్‌నకు లోకేష్ ఈపర్యటనలో ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఏటా 2 కోట్ల జతల స్పోర్ట్స్ షూల ఉత్పత్తి లక్ష్యంగా, ప్రధానంగా ఎగుమతుల కోసం ఈ ప్లాంట్ రూపుదిద్దుకోనుంది. కుప్పం-తిరుపతి-విశాఖ త్రిముఖంగా విడిభాగాల తయారీ, పరిశోధన, డిజైన్, లాజిస్టిక్స్‌తో సమీకృత ఫుట్‌వేర్ ఎకోసిస్టమ్ నిర్మించాలన్నది ప్రతిపాదన.



*రేపటి బాట:* స్టార్టప్‌లకు దన్నుగా నిలిచేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో భాగస్వామ్యం కావాలని బీఎన్కే ఫైనాన్షియల్ గ్రూప్‌ను లోకేష్ ఆహ్వానించారు. ఆటోమొబైల్‌తో మొదలైన తొలి అధ్యాయం, ఎలక్ట్రానిక్స్‌తో సాగుతున్న రెండో అధ్యాయం దాటి -నౌకా నిర్మాణం, ఫైనాన్స్, ఫుట్‌వేర్‌లతో మూడో అధ్యాయంలోకి ఈ బంధం అడుగుపెడుతోంది.

# మృతదేహాల తరలింపు ప్రక్రియ వేగవంతం

- వియత్నాంలో సహాయచర్యలపై సీఎం సమీక్ష
- భారత ఎంబసీతో సమన్వయానికి ఆదేశం
- ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న కేంద్రమంత్రి రామ్మోహన్



అమరావతి(చైతన్యరథం): వియత్నాం పడవ ప్రమాద బాధితులకు అందుతున్న సహాయ సహకారం పై అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్షించారు. వారిని స్వస్థలాలకు తీసుకు వచ్చేందుకు త్వరితగతిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రమాదంలో గాయ పడిన గెల్లె కిషోర్ ప్రస్తుతం వియత్నాం ప్రభుత్వ ఆసు పత్రిలో చికిత్స పొందుతున్నట్టు అధికారులు తెలిపారు. ఆయన ఆరోగ్యం క్రమంగా కుదుటపడుతోందని వివ రణ ఇచ్చారు. ప్రమాదంలో మరణించినవారి మృత దేహాలు స్వస్థలాలకు తరలించేందుకు వియత్నాంలోని భారత రాయబార కార్యాలయం ఒక ఏజెన్సీని నియ మించినట్టు చెప్పారు. భౌతికకాయాల అప్పగింత, తర లింపు ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైనట్లు వెల్లడించా రు. ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడిన పర్యా టకులను ఆదివారం విమానాల ద్వారా తమ స్వస్థలా లకు తరలించేలా ఏర్పాట్లు చేసినట్టు వివరించారు. వీరి కి సంబంధించిన విమానటిక్కెట్లను సంబంధిత మొబైల్ సర్వీస్ ప్రొవైడర్ ఏర్పాటు చేశారని చెప్పారు. బాధిత వ్యక్తులు సురక్షితంగా స్వదేశానికి తిరిగి వచ్చే వరకు, అలాగే మృతుల భౌతికకాయాల తరలింపు ప్రక్రియ పూర్తిగా ముగిసేవరకు అవసరమైన సహాయ సహకారా లను అందించాలని ఏపీ భవన్ అధికారులను సీఎం ఆదేశించారు. ఈ తరలింపు ప్రక్రియపై అక్కడి భారత ఎంబసీతో సమన్వయం చేసుకోవాలని సూచనలు చేశారు.

### ఏర్పాటు పూర్తి చేస్తున్నాం: రామ్మోహన్‌నాయుడు

భౌతికకాయాలను వీలైనంత త్వరగా స్వస్థలాలకు చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం అన్నిరకాల చర్యలు తీసు కుంటోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. మృతుల కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తిఅండగా ఉంటుం దని, ఈ కష్ట సమయంలో ఎవరూ అధైర్యపడొద్దని భరోసా ఇచ్చారు. దివంగత రవితేజ (హిందూపురం), శ్రీధర్(కడప), జయలక్ష్మి(మచిలీపట్నం) భౌతిక కాయాలకు సంబంధించి వియత్నాం ప్రభుత్వం, అక్కడి భారత రాయబార కార్యాలయం (ఎంబసీ) అధికారిక లాంఛనాలను పూర్తి చేస్తున్నాయని పేర్కొన్నారు.

అన్ని అనుమతులు లభించిన అనంతరం మృతదే హాలు ఆదివారం రాత్రికి వియత్నాం రాజధాని హనో యికి చేరుకుంటాయని వివరించారు. మృతులతోపాటు అక్కడ చిక్కుకున్న మిగిలిన తెలుగువారిని కూడా తీసు కొచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, అందుకు తగ్గ ఏర్పాట్లు కూడా పూర్తి చేస్తున్నామని వివరించారు.

### హైదరాబాద్ విమానాశ్రయానికి తరలింపు

సోమవారం నాటికి భారత ఎంబసీ అధికారులు ఎయిర్‌లైన్స్, డాక్యుమెంటేషన్ ప్రక్రియలను పూర్తి చేస్తు న్నట్లు తెలిపారు. అనంతరం భౌతికకాయాలను హైదరా బాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి తరలించేందు కు ఏర్పాట్లు చేస్తారని పేర్కొన్నారు. విమాన ప్రయాణ షెడ్యూల్ ఖరారుతో పాటు స్వదేశానికి తరలింపు ప్రక్రి యను వేగవంతం చేసేందుకు విదేశాంగ శాఖ, పౌర విమానయాన శాఖ, భారత రాయబార కార్యాలయం నిరంతరంసమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు.

### 'ఈ-కేర్' పోర్టల్‌లో వివరాలను నమోదు చేయాలి

హైదరాబాద్ విమానాశ్రయంలో భౌతికకాయాలను అప్పగిం చేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వ 'ఈ-కేర్' పోర్టల్‌లో వివరాలను నమోదు చేయాల్సి ఉంటుందని రామ్మోహన్ స్పష్టంచేశారు. ఈ మేరకు మృతుల కుటుం బసభ్యులు భౌతికకాయాన్ని స్వీకరించే వ్యక్తి పేరు, మొబైల్ నంబర్, ప్రభుత్వ గుర్తింపు కార్డు (ఫొటో ఐడీ) వివరాలను అత్యవసరంగా అందించాలని కోరారు. ఈ వివరాలను ఆంధ్రప్రదేశ్ భవన్ బృందం వెంటనే విය త్నాంలోని భారత ఎంబ సీకి పంపి తదుపరి ఏర్పాట్లను పర్యవేక్షిస్తుందని వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు ఈఅంశంపై ప్రత్యేకచొరవ తీసుకుని బాధితుల కు ఉపశమనం కలిగేలాచర్యలు తీసుకున్నారని తెలిపా రు. ఏపీ భవన్,ఎంబసీ అధికారులతో నిత్యం సీఎంవో సంప్రదింపులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

## అనారోగ్య బాధితులకు
# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



రాయచోటి (చైతన్య రథం): రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయం లో నిర్వహించిన కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, రాయచోటి నియోజకవర్గ అబ్జర్వర్ అన్నా అనిత యాదవ్‌తో కలిసి 73మంది అనా రోగ్య బాధితులకు రూ.63 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి నాయకత్వంలో ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్స పొంద లేని నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ గొప్ప భరోసాగా నిలుస్తోందని పేర్కొన్నారు.

అర్హులైన ప్రతి బాధితుడికి త్వరితగతిన సహాయం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజల కష్ట కాలంలో అండగానిలవడం కూటమి ప్రభు త్వ ప్రత్యేకత అని అన్నారు. రాయచోటి నియోజకవర్గంలో గతంలో ఎన్నడూలేని విధంగా అత్యధిక సంఖ్యలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ అందేలా నిరంతరం కృషిచేస్తున్నామని మంత్రి తెలిపారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సహా యం చేరేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, ప్రజల సంక్షేమమే తమ రాజకీయాల లక్ష్య మని స్పష్టంచేశారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్త లు, అధికారులు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# 13న సంస్కృత మేధావుల సదస్సు

గుంటూరు (చైతన్య రథం): సంస్కృత మేధావులతో సదస్సు సోమవారం నిర్వహి స్తున్నట్లు రాష్ట్ర తెలుగు మరియు సంస్కృత అకాడమి అధ్యక్షులు ఆర్డీ విల్సన్ ఏ శరత్ చంద్ర తెలిపారు. సంస్కృత పండితులు, మేధావులతో సదస్సు విజయవాడ వడ్డేశ్వ రంలో జరుగుతుందని, సదస్సు ద్వారా సంస్కృత భాష విస్తరణకి తీసుకోవలసిన కార్యాచరణపై మేధావులతో చర్చించడం జరుగుతుందని విల్సన్ తెలియచేశారు. సంస్కృత భాష సౌరభం విస్తరణలో భాగంగా వివిధ పట్టణాల్లో నిర్వహించే సంస్కృత సప్తాహంలో భాగంగా ఈ కార్య క్రమం జరుగుతుందన్నారు. "అందరికీ సంస్కృతం.. అందరిలోకీ సంస్కృతం" అనే నినాదంతో సంస్కృత భాషవిస్తరణకు కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే సంస్కృత వ్యాప్తి కోసం అకాడమీ పఠిత సంస్కృతం పేరుతో పుస్తకాలు ముద్రించిందని, ఆ పరంపర కొనసాగుతుందని విల్సన్ పేర్కొంటూ.. సంస్కృత భాష సామాన్యులలోకి తీసు కెళ్లడమే లక్ష్యంగా అకాడమీ ప్రస్థానం సాగుతుందని అన్నారు.

# 'వియత్నాం' బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి కొల్లు



విజయవాడ(చైతన్యరథం): వియత్నాం లో చోటుచేసుకున్న పడవ ప్రమాదంలో మృతి చెందిన గెల్లి జయశ్రీ కుటుంబాన్ని మంత్రి కొల్లు రవీంద్ర కలిసి ధైర్యం చెప్పారు. గెల్లి కిశోర్‌కు వియత్నాంలో మెరుగైన వైద్యం అందుతోందని, ఆందోళన చెందొద్దని వారి పిల్లలను కలిసి భరోసా ఇచ్చారు. విజయవాడలోని మొగల్రాజపురంలో వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. వియ త్నాంలో కిశోర్‌కు సహాయంగా వెళ్లిన కుటుంబసభ్యులతో ఫోన్‌లో మాట్లాడి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. సోమవారం సాయంత్రా నికి జయశ్రీ భౌతికకాయం విజయవాడ రానుందని, మంగళవారం కుటుంబీకుల కు అప్పగిస్తామని అధికారులు చెప్పార న్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని హామీ ఇస్తూ.. ఘటన గురించి ఇప్పటికే మంత్రి నారా లోకేశ్ ఇండియన్ ఎంబసీ తో సంప్రదింపులు జరిపారని, అన్ని రకాలుగా తోడుగా ఉంటామని మంత్రి కొల్లు భరోసా ఇచ్చారు.

## రాజధాని అమరావతిపై
# కుట్రలిక చెల్లవు: గొల్లపల్లి అమూల్య



రాజోలు (చైతన్య రథం): రాజధాని అమరావతి అభివృద్ధిని అడ్డుకోవాలనే ఉద్దేశంతో వైసీపీ (గొడ్డలి పార్టీ) ఇప్పటికీ కుట్రలు కొనసాగిస్తోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, రాజోలు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గొల్లపల్లి అమూల్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ.. రాష్ట్రానికి శాశ్వత రాజధాని లేకుండాచేయడమే లక్ష్యంగా వైసీపీ వ్యవ హరిస్తోందన్నారు. అమరావతి అభివృద్ధికి 99.50శాతం మంది రైతులు స్వచ్ఛందం గా భూములు ఇచ్చారని, కేవలం కొద్ది మంది రైతులను అడ్డం పెట్టుకుని రాజ ధాని నిర్మాణాన్ని అడ్డుకునే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. రైతులను రాజకీయ ప్రయోజనాల కోసమే వాడు కుంటున్నారని దుయ్యబట్టారు. 2014 నుంచి 2019వరకు అమరావతి అభివృ ద్ధిని అడ్డుకునేందుకు అనేక ఫిర్యాదులు, తప్పుడు ఆరోపణలు చేశారని, 2019-2024మధ్య మూడురాజధానుల పేరుతో అమరావతినినిర్వీర్యం చేశారని అమూల్య పేర్కొన్నారు. ప్రజలు తగిన గుణపాఠం చెప్పడంతో ఆపార్టీ 11అసెంబ్లీ స్థానాల కు పరిమితమైందని, అయినప్పటికీ అమ రావతిపై విష ప్రచారం మాత్రం ఆపడం లేదన్నారు.

రాజధాని అమరావతికి కీలకమైన ఈ-3 సీడ్ యాక్సెస్ రోడ్ నిర్మాణానికి అవసరమైన కేవలం 2.725ఎకరాల భూ సేకరణ అంశాన్నికూడా వైసీపీ రాజకీ యంగా ఉపయోగించుకుంటోందని ఆమె విమర్శించారు. భూసేకరణకు ముందు అధికారులు పలుమార్లు రైతులతో సమా వేశాలు నిర్వహించి,ల్యాండ్‌పూలింగ్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారని, నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత కూడా సమీకరణకు అవకాశం కల్పిస్తూ వారిని ఒప్పించే ప్రయత్నాలు కొనసాగించారని చెప్పారు. ఉండవల్లిలో మొదట ప్రతిపా దించిన భూసేకరణలో అధికారుల సంప్ర దింపులతో పలువురు రైతులు స్వచ్ఛందం గా భూసమీకరణకు ముందుకొచ్చారని, చివరకు కేవలం 2.725ఎకరాల భూమి ని మాత్రమే భూసేకరణ ద్వారా తీసుకో వాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. భూ సేకరణ ప్రక్రియలో చట్టపరమైన అన్ని నిబంధనలు పాటించారని, అభ్యంతరాలు స్వీకరించడం నుంచి విచారణలు నిర్వ హించడం వరకు ప్రతిదశను పారదర్శ కంగా అమలుచేశారని తెలిపారు. భూము లతోపాటు నిర్మాణాలు,వ్యవసాయ, ఉద్యా న పంటలకు విలువ కట్టి మొత్తం 11 మంది రైతులకు రూ.7.14కోట్ల పరిహా రం మంజూరుచేశారని, రైతులు చెక్కులు స్వీకరించకపోవడంతో నిబంధనల మేర కు ట్రిబ్యునల్‌లో జమ చేశారని అమూల్య వెల్లడించారు. రాజధానికి అవసరమైన రహదారులను అడ్డుకుని, తర్వాత కనెక్టి విటీ లేదంటూ విమర్శించడం వైసీపీ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శిం చారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అమరావతి అభివృద్ధిని కూటమి ప్రభు త్వం వేగవంతంగా కొనసాగిస్తోందని, ఇకపై అమరావతి అభివృద్ధిని అడ్డుకునే కుట్రలు ఫలించవని గొల్లపల్లి అమూల్య హెచ్చరించారు.

# అరకులో మౌలిక సదుపాయాలు కల్పించాలి

## మంత్రి సంధ్యారాణి, జోనల్ కోఆర్డినేటర్ రాధాకృష్ణను కోరిన కిడారి శ్రావరణకుమార్

అరకు (చైతన్యరథం): అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలోని పీఎంఆర్సీలో నిర్వహించిన పాడేరు నియోజకవర్గ రివ్యూ సమావేశానికి విచ్చేసిన జోనల్ కో ఆర్డినేటర్, తణుకు శాసనసభ్యుడు అరిమిల్లి రాధాకృష్ణ, జిల్లా ఇంచార్జి మంత్రి గుమ్మిడి సంధ్యారాణిని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ (జీసీసీ) చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కిడారి శ్రావణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి, జీసీసీ తరపున ప్రత్యేక గిఫ్ట్ హ్యాంపర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా అరకు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, గిరిజనుల సంక్షేమం, జీవనోపాధి మెరుగుదల, జీసీసీ బలోపేతం, గిరిజన రైతులు పండిస్తున్న కాఫీ, మిరియాలు, తేనెతో పాటు ఇతర అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు కల్పించడం, వాటికి విస్తృత మార్కెటింగ్ అవకాశాలు కల్పించడం, విలువ ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహించడం వంటి అంశాలపై కిడారి శ్రావణ్ కుమార్ వారితో ప్రత్యేకంగా చర్చించారు. అరకు నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, గిరిజన సంక్షేమ కార్యక్రమాల సమర్థవంతమైన అమలు, జీసీసీ ద్వారా గిరిజన రైతులు, మహిళా సంఘాలకు మరింత ప్రయోజనం చేకూరేలా చర్యలు చేపట్టాలని కిడారి శ్రావణ్ కుమార్ గారు విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జోనల్ కో ఆర్డినేటర్ అరిమిల్లి రాధాకృష్ణ, ఇంచార్జి మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అరకు నియోజకవర్గ అభివృద్ధికి, గిరిజన సంక్షేమానికి, జీసీసీ మరింత బలోపేతానికి ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బాకూరు వెంకట రమణ రాజు, పాండు రంగ స్వామి, ఎస్టీ సెల్ ఆర్గనైజషన్ సెక్రటరీ సుబ్బారావు మాజీ క్లస్టర్ ఇంచార్జి త్రినాధ్ తదితరులు ఉన్నారు.






ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ) కార్యక్రమ అవగాహన కేంద్రాన్ని విశాఖపట్నం తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు నమోదు, సవరణలు ఫారమ్ల పంపిణీ ప్రక్రియ గురించి ఆరా తీశారు. ప్రజలందరూ తప్పనిసరిగా తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకుని, ప్రజాస్వామ్యంలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాళ్ళ శంకర్, గెదెల నాగరాజు నెక్కంటి సత్తి బాబు , సెల్వ రాజు, ఇతర ముఖ్య నాయకులు, పరిసరాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



విజయనగరం పట్టణం 46వ డివిజన్, కణపాక పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని శాసన సభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు పరిశీలించారు. భాగస్వాములు అయిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు,

# రాజకీయాలకు అతీతంగా కాపుల ఆర్థికాభివృద్ధికి కృషి

## భీమిలీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వెల్లడి

భీమిలీ (చైతన్యరథం): సమాఖ్య గ్లోబల్ బిజినెస్ మీట్ – 2026 ను రాడిసన్ బ్లూ రిసార్ట్స్‌లో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహారాష్ట్రలో మరాఠా ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాదిరిగా సమాఖ్య ఛాంబర్ ఆఫ్ కామర్స్ కూడా సమాజాన్ని, ప్రభుత్వాలను ప్రభావితం చేసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. జనాభాలో 27 శాతమున్న కాపుల ఆర్థిక ఎదుగుదల లక్ష్యంగా రాజకీయాలు అతీతంగా సమాఖ్య సంస్థ ఏర్పాటైందని తెలియజేశారు. కేవలం ఒకటి, రెండు శాతం జనాభా గల కులాలకున్న ఆర్థిక శక్తి కారణంగా వ్యాపార రంగాన్ని శాసిస్తున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్ తరానికి సంస్థ మార్గదర్శనం చేస్తుందని, బెంగళూరులో ఈ నెల 19న తదుపరి సమావేశం జరుగుతుందని చెప్పారు. కాపుల్లో ఇతర సంస్థలను కలుపుకుని సమాఖ్య ముందుకు వెళ్తుందన్నారు. రాయల్ వైజాగ్ క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. యువ నాయకులు గంటా రవితేజ మాట్లాడుతూ కాపు యువత వ్యాపారాభివృద్ధికి సమాఖ్య సహకారం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సమాఖ్య ప్రతినిధులు పీవీ రావు, టీబీఎన్ రావులు మాట్లాడుతూ కాపుల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నామని వివరించారు. ఈనెల 25 నుంచి రెండు తెలుగు రాష్ట్రాల్లోని 30 ప్రాంతాల్లో సమాఖ్య సంస్థ పర్యటిస్తుందని ప్రకటించారు. ధర్మేంద్ర అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సమాఖ్య గ్లోబల్ బిజినెస్ మీట్ పోస్టర్ ఆవిష్కరించారు.




# పాడేరులో 99.18 శాతం ఎన్యూమరేషన్ ఫారాలు డిజిటలైజేషన్

పాడేరు, జూలై 12(ఆంధ్రజ్యోతి): ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) ప్రక్రియలో భాగంగా జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ 99,18 శాతం పూర్తయింది. జిల్లాలో పదకొండు మండలాల్లో 4 లక్షల 99 వేల 752 మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేసి, వాటిలో ఆదివారం నాటికి 4 లక్షల 95 వేల 676 మంది ఫారాలను డిజిటలైజేషన్ చేశారు. దీంతో ఆదివారం నాటికి జిల్లాలో 99.18 శాతం డిజిటలైజేషన్ జరిగినట్టు ఎన్నికల కమిషన్ గుర్తించింది. మంగళవారం నాటికి గడువు ముగుస్తుండడంతో ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేస్తున్నారు.



విజయనగరం పట్టణం 44 వ డివిజన్ (అయ్యన్నపేట)కు చెందిన దవల మోహన్‌కి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ. 82,351/- చెక్కును పార్టీ కార్యాలయంలో శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు లబ్ధిదారునికి అందజేశారు.

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

# రాజకీయాల్లో రాద్ధాంతం తప్ప సిద్ధాంతం లేదు

## భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు



విశాఖపట్టణం (చైతన్యరథం): తిరుపతి లడ్డూ వ్యవహారం, అయోధ్యలో దొంగతనం, శబరిమల ఘటన తననెంతో బాధించాయని భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. వీటికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఆదివారం విశాఖలో 'వెంకయ్య నాయకుడు' పుస్తకావిష్కరణ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, హోంమంత్రి వంగలపూడి అనిత సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు. పుస్తకాన్ని ఆవిష్కరించి, వెంకయ్య నాయుడితో తమకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. అనంతరం మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ప్రసంగించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ..'విశాఖ వచ్చినప్పుడల్లా ఎంతో సంతోషంగా ఉంటుంది. ఇక్కడే నేను చదువుకున్నాను. ఈ నగరం నాకు మంచి స్నేహితులను ఇచ్చింది. విశాఖలోనే విద్యార్థి నాయకుడిగా ఎదిగాను. అన్ని పదవుల కంటే బీజేపీ అఖిల భారత అధ్యక్షుడు కావడం చాలా సంతోషాన్ని ఇచ్చింది. నా 48వ ఏట బీజేపీ అధ్యక్షుడు అయ్యే అవకాశం వచ్చింది. కానీ, అప్పుడు మా కుటుంబ సభ్యులతో చర్చిస్తే వద్దు అన్నారు. వాజ్‌పేయి, అద్వానీ వంటి వారితో పని చేయడం అదృష్టం. నేను ఉపరాష్ట్రపతిగా ఉన్నప్పుడు కాశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే 370వ అధికరణ రద్దయ్యింది. నా జీవితంలో ఇది మంచి ఘట్టంగా భావిస్తాను. యువత రాజకీయాల్లోకి రావాలి. నా వయసు 77 సంవత్సరాలు. ఇక ఎంతకాలం ఉంటానో తెలియదు. యువతకు ఎన్నో విషయాలు చెప్పడానికి తిరుగుతూనే ఉంటాను. నేను తిరుగుతూనే పోవాలనేది నా కోరిక. నేటి రాజకీయాల్లో రాద్ధాంతం తప్ప సిద్ధాంతం లేదు. కొంతమంది నిన్న ఏం మాట్లాడారో, ఈరోజు ఏం మాట్లాడుతున్నారో వారికే తెలియడం లేదు. రాజకీయ నాయకులు నైతిక విలువలు పాటించాలి. ఎవరైనా సరే పదవులకు రాజీనామా చేసి మాత్రమే పార్టీలు మారాలి. దీనిపై చర్చ జరగాలి. ఏపీలో కొంతమంది బూతులు మాట్లాడుతున్నారు. అలాంటి వారికి ఎన్నికల బూత్‌లోనే ఓటర్లు బుద్ధి చెప్పారు. నేను ఎవరినీ, ఏ రాజకీయ పార్టీనీ విమర్శించడం లేదు. నేను బీజేపీలో లేను. కానీ మనసంతా ఆ పార్టీపైనే ఉంది. మా తాత, అమ్మమ్మ కారణంగానే ఈ స్థాయికి చేరుకున్నా. నాకు చిన్నప్పుడు దూకుడు ఎక్కువ. తెన్నేటి విశ్వనాథం పరిచయంతో దూకుడు తగ్గింది' అని తెలిపారు.

# మల్లన్న సన్నిధిలో వీఐపీ దర్శనాలు రద్దు



## ఆలయ ఈవో శ్రీనివాసరావు వెల్లడి

శ్రీశైలం (చైతన్యరథం): మల్లన్న స్పర్శ (బ్రేక్) దర్శనాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఆలయ ఈవో శ్రీనివాసరావు ప్రకటించారు. వారాంతపు సెలవులు కావడంతో క్షేత్రానికి అనూహ్యంగా భక్తుల రద్దీ పెరిగిందని పేర్కొన్నారు. భక్తుల రద్దీ కారణంగా సోమవారం విరామ వీఐపీ (బ్రేక్) దర్శనాలను నిలిపివేసినట్లు తెలిపారు. సిఫారసు లేఖలతో వచ్చే వారికి కూడా స్వామివారి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. ఇప్పటికే మనమిత్ర వాట్సాప్, ఆన్‌లైన్లో స్పర్శ దర్శన టికెట్లను పొందినవారికి నిర్ధిష్ట వేళల్లో స్పర్శ దర్శనానికి అవకాశం ఇచ్చినట్లు వెల్లడించారు. క్యూలైన్‌లో సామాన్య భక్తులకు ఇబ్బంది కలుగకుండా స్పర్శ దర్శనం రద్దు చేయాలని నిర్ణయించామని చెప్పుకొచ్చారు. క్యూ లైన్ల నిర్వహణ సీసీటీవీ కెమెరాలతో నిరంతరం పర్యవేక్షిస్తున్నామని ఆలయ ఈవో శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# ఖరీఫ్ సీజన్‌కు సమృద్ధిగా ఎరువులు

## తిరుపతి జాయింట్ కలెక్టర్ గోవిందరావు వెల్లడి



తిరుపతి (చైతన్యరథం): 'జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయి. యూరియా కొరత లేదు' అని జాయింట్ కలెక్టర్ గోవిందరావు తెలిపారు. కలెక్టరేట్‌లో జిల్లా వ్యవసాయశాఖాధికారి ప్రసాదరావుతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఎరువులు ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించినా లేదా అధిక ధరలకు విక్రయించినా అలాంటి డీలర్లపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నిబం?ధనలు అతిక్రమించిన ఇద్దరు డీలర్ల లైసెన్సులు సస్పెండ్ చేయడంతోపాటు మరో 14మందికి షోకాజ్ నోటీసులు ఇచ్చామన్నారు. కలెక్టరేట్‌లో కూడా రైతుల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. ఎవరైనా డీలర్లు ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే, ట్యాగింగ్‌కు పాల్పడినా కంట్రోల్‌రూమ్‌లోని 83310 57178 నెంబరుకు ఫిర్యాదు చేయవచ్చన్నారు. 'ఈ ఖరీఫ్ సీజన్‌లో జిల్లా మొత్తం 92,620 హెక్టార్లలో పంటలు సాగవుతున్నాయి. సుమారు 53,050 టన్నుల ఎరువులు అవసరమని వ్యవసాయశాఖ అంచనా వేసింది. ఇప్పటికే 21,929 టన్నుల యూరియా జిల్లాకు కేటాయించారు. అందులో 17,775 టన్నుల యూరియా రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఎరువుల బ్లాక్‌మార్కెట్‌ను అరికట్టేందుకు ఏపీఏఐఎంఎస్ నూతన డిజిటల్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఇకపై యూరియా, డీఏపీ వంటి రసాయన ఎరువులు కొనుగోలు చేయాలంటే రైతులు ఆధార్‌కార్డు సమర్పించాలి. వెబ్‌ల్యాండ్‌లో వివరాలు లేని రైతులకు కూడా సాగు చేసుకునే పంటలకు ఏపీఏఎంసీలో నమోదుచేసుకుంటే ఎరువులు కల్పించే అవకాశం కల్పిస్తుంది' అని జేసీ వివరించారు.

# పారదర్శకంగా ఎస్ఐఆర్ నిర్వహణ

పాడేరు (చైతన్యరథం): ప్రత్యేక ఓటరు జాబితాల సమగ్ర సవరణ(సర్) ప్రక్రియను జిల్లాలో అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.నిషాంతి తెలిపారు. జాయింట్ కలెక్టర్ టి.శ్రీపూజ, ఐటీడీఏ పీవో ఆదిత్యవర్మ, డీఆర్వో ఎంవీఎస్.లోకేశ్వరరావులతో కలిసి సర్ ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆదివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఓటర్లకు అందించిన ఎన్యూమరేషన్ ఫారాలను తిరిగి స్వీకరించి డిజిటలైజేషన్ ప్రక్రియను సైతం శాతశాతం పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తగిన సహకారం అందించారన్నారు. అర్హులైన అందరికీ ఓటు హక్కు కల్పించేలా పక్కాగా చర్యలు చేపట్టామని, అలాగే స్థానికంగా లేకుండా, రెండు చోట్ల ఓట్లున్న, మృతి చెందిన వారి పేర్లను పక్కాగా పరిశీలించి మాత్రమే జాబితాల నుంచి తొలగించేలా చర్యలు చేపట్టామన్నారు. సర్ ప్రక్రియను మరింత వేగవంతం చేశామని, గడువు నాటికి శతశాతం పూర్తవుతుందన్నారు. జిల్లాలో ముంచంగిపుట్టు, అరకులోయ, పాడేరు, చింతపల్లి మండలాల్లోని పెండింగ్‌లో ఉన్న ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పనులు సోమవారం నాటికి పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. అలాగే 1,200 మంది ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు, గ్రామాలకు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న పోలింగ్ కేంద్రాలను గుర్తించి మరో 30 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు చేస్తామన్నారు.




# ఆదర్శ నాయకుడు వెంకయ్య : ఎంపీ కలిశెట్టి కితాబు

భారత మాజీ ఉపరాష్ట్రపతి, రాజ్యసభ మాజీ చైర్మన్, తెలుగు ప్రజల గర్వకారణం ముప్పవరపు వెంకయ్య నాయుడు జీవన ప్రస్థానాన్ని 'వెంకయ్య నాయకుడు' పుస్తక పరిచయ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న విజయనగరం పార్లమెంటు సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మాట్లాడుతూ వెంకయ్య నాయుడు విలువలు, క్రమశిక్షణ, అంకితభావం, ప్రజాసేవకు ప్రతీకగా నిలిచిన మహోన్నత నాయకుడు అని అన్నారు. సాధారణ కార్యకర్త స్థాయి నుంచి దేశ అత్యున్నత రాజ్యాంగ పదవుల వరకు ఎదిగిన ఆయన ప్రయాణం యువతకు స్ఫూర్తిదాయకం. తెలుగు భాష, భారతీయ సంస్కృతి, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవన్నారు. సీనియర్ పాత్రికేయులు మాశర్మ రచించిన ఈ పుస్తకం ద్వారా వెంకయ్య నాయుడి వ్యక్తిత్వం, రాజకీయ ప్రస్థానం, ప్రజాసేవ, దేశాభివృద్ధికి చేసిన కృషి గురించి నేటి తరం సమగ్రంగా తెలుసుకునే అవకాశం లభిస్తుందన్నారు.

ఇలాంటి విలువైన గ్రంథాన్ని తెలుగు సమాజానికి అందించిన రచయితకు అభినందనలు తెలియజేస్తూ, ఈ పుస్తకం ప్రతి యువకుడు చదవాల్సిన స్ఫూర్తిదాయక గ్రంథంగా నిలవాలని ఆకాంక్షిస్తున్నట్లు విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు తెలియజేశారు.

# మా హయాంలో అభివృద్ధే లక్ష్యం

## పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ వెల్లడి



పెనమలూరు (చైతన్యరథం): వైసీపీ పాలనలో అభివృద్ధికి దూరమైన తాడిగడప మున్సిపాలిటీకి కూటమి ప్రభుత్వం కొత్త దిశ చూపుతోందని,ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా అమలు చేస్తూ పెనమలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పేర్కొన్నారు. కానూరు మురళీనగర్‌లో రూ.1.30 కోట్ల వ్యయంతో నిర్మించిన టంకసాల రోడ్డు, గుంటుపల్లి వారి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ, "మాటలు కాదు... పనులే మా ప్రభుత్వానికి గుర్తింపు" అని అన్నారు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే వందల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు ప్రారంభించి,గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ప్రాంతాలను అభివృద్ధి బాటలో నడిపిస్తున్నామని తెలిపారు.

తాడిగడప మున్సిపాలిటీకి శాశ్వత తాగునీటి పరిష్కారం కల్పించేందుకు సుమారు రూ.394.50 కోట్లతో కృష్ణా నది జలాలను ప్రతి ఇంటికి అందించే ప్రతిష్టాత్మక ప్రాజెక్టును ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు, ఇకపై బోర్‌వెల్ నీటిపై ఆధారపడే పరిస్థితికి ముగింపు పలికి,ప్రజలకు నాణ్యమైన తాగునీటిని అందించే దిశగా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. అమృత్ 2.0 పథకం కింద సుమారు రూ.20 కోట్లతో పాత తాగునీటి పైప్‌లైన్లను మార్చడం, కొత్త పైప్‌లైన్లు వేయడం వంటి పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని తెలిపారు, యనమలకుదురు ప్రాంత తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం కృష్ణా నది సమీపంలో బోర్‌వెల్ ఏర్పాటు చేసి నీటి సరఫరా చేసే ప్రణాళికను వేగంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు...మురళీనగర్ అభివృద్ధి ఇక్కడితో ఆగదని, సుమారు రూ.100 కోట్లతో మహానాడు రోడ్డు, బెల్లంవారి వీధి రోడ్డు,టవర్‌లైన్ అభివృద్ధి పనులకు టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించామని తెలిపారు,అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు,మౌలిక సదుపాయాలను దశలవారీగా పూర్తి చేసి తాడిగడప మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ప్రజలు అభివృద్ధిని కోరుకున్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధిని అందిస్తోంది, గత ప్రభుత్వం చెప్పింది మాటలు, ఈ ప్రభుత్వం చూపిస్తోంది పనులు,పెనమలూరు అభివృద్ధి యజ్ఞం నిరంతరం కొనసాగుతుంది" అని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# రాజకీయాల్లో వెంకయ్యనాయుడు ప్రస్థానం స్ఫూర్తిదాయకం

## హోం మంత్రి వంగలపూడి అనిత

విశాఖపట్టణం (చైతన్యరథం): రాజకీయాల్లో వెంకయ్య నాయుడు స్ఫూర్తిదాయకమని ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. వెంకయ్యనాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక వరమని ఉద్ఘాటించారు. భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు జీవిత విశేషాలపై వెలువడిన 'వెంకయ్య నాయకుడు' పుస్తకావిష్కరణ కార్యక్రమం విశాఖపట్నంలో ఈరోజు (ఆదివారం) ఘనంగా జరిగింది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత ప్రసంగించారు. ఇది ఒక పుస్తకం కాదని.. ఓ చరిత్ర అని వ్యాఖ్యనించారు. రాబోయే తరాలకు కూడా ఆయన ఎంతో ఆదర్శమని కొనియాడారు. 'మా శర్మగారు రాసిన పుస్తకం- రాబోయే తరాలు వారికి ఆదర్శం కానుంది' అని ప్రశంసించారు. రైతు కుటుంబంలో పుట్టి వెంకయ్య నాయుడు ఉప రాష్ట్రపతి అయ్యారని ప్రశంసించారు. విద్యార్థినేతగా ఎన్నో పోరాటాలు చేశారని కొనియాడారు. వెంకయ్య నాయుడు స్పీచ్‌లు యూట్యూబ్‌లో ఎన్నో వినేవాళ్లమని ప్రస్తావించారు. 'మానాన్న విద్యార్థి దశలో ఉన్నప్పుడు, విద్యార్థి నాయకుడిగా మా నాన్నగారికి కూడా ఆయన సాయం చేశారు' అని తెలిపారు. వెంకయ్య నాయుడు జీవితంలో ఎన్నో పదవుల్లో పనిచేశారని హోం మంత్రి అనిత పేర్కొన్నారు.

# అమరావతిని అడ్డుకుంటే అధోగతే!

## టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు నక్కా ఆనందబాబు

అమరావతి (చైతన్యరథం): రాజధాని అమరావతి అభివృద్ధిని అడ్డుకునేందుకు వైసీపీ (గొడ్డలి పార్టీ) ఇప్పటికీ కుట్రలు కొనసాగిస్తోందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు నక్కా ఆనందబాబు ఆరోపించారు. రాజధాని అభివృద్ధికి 99.5 శాతం మంది రైతులు భూములు స్వచ్ఛందంగా ఇచ్చారని, భూములు ఇవ్వని అరశాతం మంది రైతులను అడ్డం పెట్టుకుని అమరావతిపై విష ప్రచారం చేస్తోందని విమర్శించారు. ఈ సందర్భంగా సీఆర్డీఏ సీడ్ యాక్సెస్ రోడ్ నిర్మాణం, భూసేకరణ వంటి అంశాలపై మీడియా సమావేశంలో నక్కా ఆనంద బాబు పలు వాస్తవాలను తెలియజేశారు. ఈ సందర్భంగా నక్కా ఆనంద బాబు మాట్లాడుతూ.. సీఆర్డీఏ చేపట్టిన ఈ-3 సీడ్ యాక్సెస్ రోడ్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ పూర్తిగా నిబంధనల ప్రకారమే జరిగిందని స్పష్టం చేశారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేయాలనే ఉద్దేశంతోనే వైసీపీ వ్యవహరిస్తోందని ఆనంద బాబు పేర్కొన్నారు. 2014 నుంచి 2019 వరకు అమరావతి అభివృద్ధిని అడ్డుకునేందుకు తప్పుడు ఆరోపణలు, ఫిర్యాదులు చేసిన గొడ్డలి పార్టీ.. 2019 నుంచి 2024 వరకు మూడు రాజధానుల పేరుతో రాజధానిని పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఆగ్రహించారు. రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెప్పడంతో ఆ పార్టీ 11 అసెంబ్లీ స్థానాలకు పరిమితమైందని, కూటమి ప్రభుత్వం అమరావతే రాష్ట్ర రాజధాని అని పార్లమెంటులో స్పష్టం చేసినా వైసీపీ వైఖరిలో మార్పు రాలేదని అన్నారు. రాజధాని అమరావతికి కనెక్టివిటీ కోసం నిర్మిస్తున్న ఈ-3 సీడ్ యాక్సెస్ రోడ్ కోసం చేపట్టిన 2.725 ఎకరాల భూసేకరణ అంశాన్ని బూచిగా చూపే ప్రయత్నం ఆ పార్టీ చేస్తోందన్నారు. భూసేకరణకు ముందు అధికారులు పలుమార్లు రైతులతో సమావేశాలు నిర్వహించి, ల్యాండ్ పూలింగ్‌లో చేరితే కలిగే ప్రయోజనాలను వివరించారని ఆనంద బాబు చెప్పారు. నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత కూడా ల్యాండ్ పూలింగ్‌కు అవకాశం కల్పిస్తూ రైతులను ఒప్పించే ప్రయత్నాలు కొనసాగించారని పేర్కొన్నారు. ఉండవల్లి గ్రామంలో తొలుత 20.323 ఎకరాల భూమి అవసరమని సీఆర్డీఏ ప్రతిపాదించగా,



అధికారుల చర్చలతో సుమారు 10 ఎకరాల భూమి యజమానులు స్వచ్ఛందంగా సమీకరణకు ముందుకు వచ్చారని ఆయన తెలిపారు. అందులో కొందరు ఇప్పటికే భూములు అప్పగించగా, మరో 5.28 ఎకరాలకు సంబంధించిన సంప్రదింపులు కొనసాగాయని చెప్పారు.మిగిలిన భూముల విషయంలో రైతులు అంగీకరించకపోవడంతో 10.5 ఎకరాలకు భూసేకరణ నోటిఫికేషన్ జారీ చేయాల్సి వచ్చిందన్నారు ఆనంద బాబు. భూసేకరణ నోటిఫికేషన్ తర్వాత కూడా రైతులతో అధికారులు చర్చలు కొనసాగించడంతో, మరికొందరు ల్యాండ్ పూలింగ్‌కు అంగీకరించారని తెలిపారు. వైసీపీ అధినేతను కలిసిన అనంతరం ఆయన రాజకీయ ఉద్దేశాలను గ్రహించిన ఓ రైతు 1.12 ఎకరాల భూమిని స్వచ్ఛందంగా సమీకరణకు ఇచ్చేందుకు ముందుకు వచ్చారని చెప్పారు. దీంతో నోటిఫికేషన్ పరిధిలోని సుమారు 10 ఎకరాల్లో 7 ఎకరాలకు పైగా భూమి యజమానులు ల్యాండ్ పూలింగ్‌కు అంగీకరించినట్లు వివరించారు. చివరకు మిగిలిన 2.725 ఎకరాల విషయంలో మాత్రమే తప్పనిసరి పరిస్థితుల్లో భూసేకరణ ప్రక్రియను కొనసాగించాల్సి వచ్చిందని ఆనందబాబు తెలిపారు. ఈ భూములకు సంబంధించిన అవార్డు ఇప్పటికే పాస్ అయిందని, ప్రస్తుతం చట్టపరమైన నిబంధనల ప్రకారం భూసేకరణ ప్రక్రియను అధికారులు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. రైతులను ఒప్పించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా ప్రయత్నించినప్పటికీ, కొద్ది మంది రైతులను అడ్డం పెట్టుకుని వైసీపీ రాజధాని అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తోందని, మెజారిటీ రైతుల అభిప్రాయాలను గౌరవించడం లేదని నక్కా ఆనందబాబు ఆరోపించారు.

# లేజర్ రన్ పోటీలు ప్రారంభం

## పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే చంటి

ఏలూరు (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తోందని క్రీడాకారులకు లభించే ప్రతి అవకాశాన్ని సద్విని యోగం చేసుకుని గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని టీడీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు బడేటి రాధాకృష్ణయ్య పిలుపునిచ్చారు. ఏలూరు అల్లూరి సీతారామరాజు స్టేడియంలో రెండు రోజుల పాటు నిర్వహించే మోడరన్ పెంటాథ్లాన్ లేజర్ రన్ చాంపియన్‌షిప్--2026 క్రీడాపోటీలను శనివారం ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత క్రీడల అభివృద్ధికి విశేష ప్రాధాన్యం కల్పించిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలలో క్రీడాకారులకు మూడు శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. క్రీడల్లో గెలుపు ఓటమిలను సమానంగా తీసుకోవాలన్నారు. ఏఎస్ఆర్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ పోటీలు ఐదు విభాగాలలో జరిగాయి. లేజర్ రన్ పోటీల్లో క్రీడాకా రులు నిర్ణీత దూరం పరుగెత్తి లేజర్ పిస్టల్‌తో లక్ష్యాన్ని కచ్చితంగా ఛేధిస్తూ తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీలు ఉత్సాహభరిత వాతావ రణంలో సాగగా, రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులు పాల్గొన్నారు. ఏపీ స్పోర్ట్స్ డైరెక్టర్ కె.జగదీశ్వరి, డీఎస్‌డీవో ఎస్.ఏ అజీజ్, ఏపీ మోడరన్ పెంటాథ్లాన్ ఛైర్మన్ సీహెచ్ వెంకటేశ్వరరావు, ప్రెసిడెంట్ కె.హరిబాబు, వైస్ ఛైర్మన్ పి.షన్ముగం, డైరెక్టర్ కె.కృష్ణ, డి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



# వియత్నాం పడవ ప్రమాదం.. అత్యంత విషాదకరం!

## రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి



విజయవాడ (చైతన్యరథం): వియత్నాంలో జరిగిన ఘోర పడవ ప్రమాదంలో భారతీయులు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, ఈ ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారితో పాటు కృష్ణా జిల్లాకు చెందిన వారు కూడా మృతి చెందడం అత్యంత బాధాకరమని కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారందరికీ ఆయన ఘన నివాళులు అర్పిస్తూ, ముఖ్యంగా కృష్ణా జిల్లా బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ తీరని లోటును భరించే మనోధైర్యాన్ని ఆ కుటుంబ సభ్యులకు భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు. విదేశాల్లో జరిగిన ఈ విషాద ఘటనలో బాధిత కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తాయని, అవసరమైన సహాయ సహకారాలను అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటోందని ఆయన తెలిపారు. మృతదేహాలను స్వదేశానికి తీసుకురావడం నుంచి బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయం అందించే వరకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

ఈ క్లిష్ట సమయంలో కృష్ణా జిల్లా ప్రజల తరఫున బాధిత కుటుంబాలకు సంపూర్ణ సంఘీభావం ప్రకటిస్తూ, వారి కష్టసుఖాల్లో ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటాయని వీరంకి వెంకట గురుమూర్తి భరోసా ఇచ్చారు. గాయపడిన వారు త్వరగా కోలుకుని క్షేమంగా స్వదేశానికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ, మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ అపారమైన దుఃఖాన్ని భరించే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని వీరంకి వెంకట గురుమూర్తి ప్రార్థించారు.



హిందూపురం పట్టణంలోని ఎంజీఎం క్రీడా మైదానంలో నాలుగు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఇండోర్ స్టేడియంను హిందూపురం శాసనసభ్యులు పద్మశ్రీ నందమూరి బాలకృష్ణ తో కలిసి ప్రారంభించిన హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కె పార్థసారథి శాప్‌చైర్మన్ రవి నాయుడు కలెక్టర్ శ్యాం ప్రసాద్

# ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం

## పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్

ఉదయగిరి (చైతన్యరథం): కలిగిరి మండలం, నాగసముద్రం పంచాయతీ పరిధిలోని నాగిరెడ్డిపాలెం సమీపంలో జాతీయ రహదారి పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన దీప్తి ఆయిల్ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యుడు కాకర్ల సురేష్ రిబ్బన్ కట్ చేసి పెట్రోల్ బంకును అధికారికంగా ప్రారంభించారు.అనంతరం పెట్రోల్ బంక్ యజమానులను అభినందించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారు, వ్యాపార రంగంలో వారు మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి రావడం ప్రజలకు ఎంతో ప్రయోజనకరమని తెలిపారు. హైవే ప్రక్కన ఏర్పాటు చేసిన ఈ ఫిల్లింగ్ స్టేషన్ స్థానిక ప్రజలతో పాటు ప్రయాణికులకు కూడా నాణ్యమైన ఇంధన సేవలను అందించడంతో పాటు ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, వ్యాపారవేత్తలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అభిమానులు పాల్గొన్నారు.



# "స్వచ్ఛ కాంతి" ఆధ్యాత్మిక ఉత్పత్తుల ప్రారంభం

## పాల్గొన్న రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు



రాయచోటి (చైతన్యరథం): అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని గాలివీడు రోడ్డులో మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ స్వర్గీయ సుగవాసి పాలకొండరాయుడు నిర్మించిన శ్రీ గంగమ్మ దేవాలయం ప్రాంగణంలో ఆదివారం ఉదయం ఆధ్యాత్మిక వాతావరణంలో "స్వచ్ఛ కాంతి" బ్రాండ్‌కు చెందిన కర్పూరం, అగరబత్తులు, దీపం నూనె ఉత్పత్తులను రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యుడు సుగవాసి ప్రసాద్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. మసాపేటకు చెందిన సుగవాసి పాలయ్యకుమారుడు సుగవాసి పవన్ తిరుపతిలో ప్రారంభించిన ఈ ఆధ్యాత్మిక ఉత్పత్తుల సంస్థ విజయవంతం కావాలని, భక్తులకు నాణ్యమైన ఉత్పత్తులు అందిస్తూ మరింత అభివృద్ధి సాధించాలని ప్రసాద్ బాబు ఆకాంక్షించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక భక్తులు పాల్గొన్నారు.




# రజక ఆకాంక్ష సభ విజయవంతం

## కార్యక్రమంలో పాల్గొన్న గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి

గుంతకల్లు (చైతన్యరథం): గుత్తి పట్టణంలోని విరూపాక్షి రెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరుగుతున్న రజక ఆకాంక్ష సభ -6 కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యుడు గుమ్మనూరు జయరాం సోదరుడు గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్ గుంటూరు పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యురాలు గళ్ళామాధవి ఆదోని నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పార్థసారధి రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కేసీ హరి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ పత్తి బిందు కర్నూల్ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ హాజరయ్యారు. ముందుగా రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి, రజక సంఘం వారు గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామికి ఘన స్వాగతం పలికారు. అనంతరం సభలో ఉద్దేశించి మాట్లాడుతూ గుత్తి పట్టణంలో జరుగుతున్న రజక ఆకాంక్ష సభ -6 కు ముఖ్య అతిథిగా ఆహ్వానించడం చాలా సంతోషకరంగా ఉందని తెలియజేశారు అలాగే రజకులను ఉన్నత స్థాయిలో నిలబెట్టిన ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే ఎన్డీఏ కూటమి ప్రభుత్వమే తెలియజేశారు. అలాగే రజకులు సభ నిర్వహించుకోవడం ముఖ్య ఉద్దేశం రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని కోరేందుకేనన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రజకులు చాలా మంది ఉన్నత స్థాయిలో ఉన్నారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుత్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కల చెరువు ప్రతాప్, గుత్తి పట్టణం అధ్యక్షులు వీఖ చౌదరి, గుత్తి మండలం పట్టణ రజక సంఘ కుటుంబ సభ్యులు మహిళలు అలాగే ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు అనుబంధ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున హాజరవడం విశేషం.



# రూ. 709.38 కోట్లతో హంద్రీ నీవా కాలువ వెడల్పు పనులకు భూమిపూజ

## పాల్గొన్న మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్యేలు పద్మశ్రీ బాలకృష్ణ, కందికుంట, సురేంద్రబాబు, ఎమ్మెస్ రాజు తదితరులు



హిందూపురం (చైతన్యరథం): శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం నియోజకవర్గంలోని రాచపల్లి సమీపంలో రూ. 709.38 కోట్ల వ్యయంతో చేపట్టనున్న హంద్రీ, నీవా కాలువ వెడల్పు పనులకు భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో కదిరి నియోజకవర్గ శాసనసభ్యుడు కందికుంట వెంకటప్రసాద్ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో హిందూపురం శాసనసభ్యుడు పద్మశ్రీ నందమూరి బాలకృష్ణ, రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజాప్రతినిధులు, శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు. హంద్రీ నీవా కాలువ వెడల్పు పనులు పూర్తయితే రాయలసీమ ప్రాంతానికి సాగునీటి సామర్థ్యం మరింత పెరగడంతో పాటు రైతులకు స్థిరమైన నీటి సరఫరా అందే అవకాశం ఏర్పడుతుందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ప్రాంతీయ వ్యవసాయాభివృద్ధికి, రైతుల సంక్షేమానికి కీలక మైలురాయిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.



# డిసెంబర్ నాటికి బలిజ సంఘ కళ్యాణ మండప నిర్మాణం పూర్తి

## కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ వెల్లడి

కదిరి (చైతన్యరథం): శ్రీ సత్యసాయి జిల్లా కదిరి పట్టణంలోని టీటీడీ కళ్యాణ మండపం కోనేరు (బృగతీర్థం) ప్రక్కన నిర్మించనున్న లిబలిజ సంఘం కళ్యాణ మండపంలి భూమి పూజ కార్యక్రమంలో కదిరి నియోజకవర్గ శాసనసభ్యుడు కందికుంట వెంకటప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బలిజ సంఘం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కళ్యాణ మండపం నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసి, ఈ ఏడాది డిసెంబర్ నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. సమాజానికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఆచరణలోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బలిజ సంఘం



నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పెద్ద సంఖ్యలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కదిరిలో "డయల్ యువర్ ఎమ్మెల్యే"

## పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

కదిరి (చైతన్యరథం): నియోజకవర్గ ప్రజలకు మరింత చేరువవుతూ, వారి సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలనే లక్ష్యంతో నిర్వహించిన ప్రతిష్టాత్మక "డయల్ యువర్ ఎమ్మెల్యే" కార్యక్రమంలో కదిరి నియోజకవర్గ శాసనసభ్యుడు కందికుంట వెంకటప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని ప్రజలతో ఎమ్మెల్యే గారు నేరుగా ఫోన్‌లో మాట్లాడి, వివిధ ప్రాంతాలకు సంబంధించిన తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, విద్యుత్, సంక్షేమ పథకాలు తదితర ప్రజా సమస్యలను ఓర్పుగా విన్నారు. ప్రజలు వెల్లడించిన ప్రతి సమస్యను నమోదు చేసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేసిన ఎమ్మెల్యే గారు, పెండింగ్‌లో ఉన్న సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా, వారి సమస్యల పరిష్కారమే తన ప్రధాన బాధ్యత అని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.



పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం గుమ్మయ్య గారి పల్లిలో శ్రీ మారెమ్మ దేవి గోశాల కోసం. వీూ నిధులతో నూతన బోరుబావి తవ్వకానికి హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారధి , యువ నాయకుడు బి కే సాయి కళ్యాణ్, భూమి పూజ నిర్వహించారు.



ప్రవాసాంధ్ర NRI TDP చైతన్యరథం

## ఎన్నారై టీడీపీ కేంద్ర కమిటీ సారథులు వీరే


తిట్టు మద్దిపట్ల, వైస్ ప్రెసిడెంట్


రషీదా షేక్, వైస్ ప్రెసిడెంట్


సురేష్ పుట్టగుంట, వైస్ ప్రెసిడెంట్


రాజా రవికిరణ్ కోడి, ఆర్గనైజింగ్ సెక్రటరీ


మాధవి ముప్పవరపు, ఆర్గనైజింగ్ సెక్రటరీ


శ్రీనివాస్ గోగినేని, సెక్రటరీ

### మెల్‌బోర్న్‌లో ఏపీఎన్ఆర్‌టీ

# కో ఆర్డినేటర్ల ఆత్మీయ సమావేశం



మెల్‌బోర్న్: ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం నూతనంగా నియమించిన ఏపీఎన్ఆర్‌టీ కో-ఆర్డినేటర్ల సమావేశం మెల్బోర్న్‌లో అత్యంత ఆత్మీయ వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కో-ఆర్డినేటర్లు కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం పదవులు పొందిన ప్రతినిధులను శాలువాలతో సత్కరించారు. తమకు కో-ఆర్డినేటర్లుగా సేవలందించే బాధ్యతలు అప్పగించి తగిన గుర్తింపునిచ్చినందుకు ఈ సందర్భంగా వారందరూ కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ప్రవాసాంధ్రుల సమావేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వానికి ఎన్ఆర్ఐల తరపున ఏ విధంగా పూర్తిస్థాయి మద్దతు అందించాలనే పలు కీలక విషయాలపై చర్చించారు.

**అభివృద్ధిలో భాగస్వాములు కావాలి**

రాష్ట్ర అభివృద్ధిలో ఎన్ఆర్ఐలు క్రియాశీలక భాగస్వాములు కావాలని, ప్రభుత్వం చేపడుతున్న ప్రజా ఉపయోగ కార్యక్రమాలను ప్రవాసాంధ్రుల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. నూతన బాధ్యతలు స్వీకరించిన కో-ఆర్డినేటర్లు అందరూ రాష్ట్ర ప్రగతికి తమ వంతు శాయశక్తులా కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ విజయవంతమైన కార్యక్రమంలో ఏపీఎన్ఆర్‌టీ రీజినల్ కో-ఆర్డినేటర్ లగడపాటి సుబ్బారావు, ఎన్ఆర్ఐ టీడీపీ సెంట్రల్ కమిటీ సభ్యులు నర్మదా జొన్నలగడ్డ, గోపి నంబళ్లతో పాటు కో-ఆర్డినేటర్లు సుమా తాటినేని, కిషోర్ బలుసు, బాల పసుపులేటి, ఇతర కో-ఆర్డినేటర్లు, ప్రవాసాంధ్ర ప్రముఖులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# చక్కటి ఆరోగ్యం..ఒక్క అడుగుతో ప్రారంభం



- ప్రకృతి ఒడిలో ప్రవాసుల సందడి
- ఉత్సాహంగా తానా న్యూజెర్సీ 'హైకింగ్-26'
- సౌర్‌లాండ్ మౌంటెన్ ట్రయిల్‌లో ఆహ్లాదకరంగా నడక
- పెద్ద సంఖ్యలో పాల్గొన్న తెలుగు కుటుంబాలు, చిన్నారులు
- ముందుండి నడిపించిన తానా యువ వలంటీర్లు

హిల్స్‌బరో టౌన్‌షిప్ (న్యూజెర్సీ): ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) న్యూజెర్సీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన 'హైకింగ్-26' కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగింది. "చక్కటి ఆరోగ్యం ఒక్క అడుగుతోనే ప్రారంభం" అనే నినాదంతో జూలై 11న శనివారం ఉదయం 8 గంటలకు హిల్స్‌బరో టౌన్‌షిప్‌లోని సౌర్‌లాండ్ మౌంటెన్ హైకింగ్ ట్రయిల్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగిన ఈ వనవిహారంలో చిన్నారుల నుంచి పెద్దల వరకు ప్రవాస తెలుగు కుటుంబాలు పెద్దసంఖ్యలో పాల్గొని ప్రకృతి అందాల మధ్య ఉత్సాహంగా అడుగులు వేశారు.

**ఆహ్లాదకరంగా సాగిన ట్రయిల్**

స్వాగత పరిచయ కార్యక్రమాల తదనంతరం నిర్వాహకులు ముందుగా హైకింగ్ మార్గం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వేసవిలో పాటించాల్సిన భద్రతా సూచనలను వివరించారు. అనంతరం అందరూ కలిసి గ్రూప్ ఫొటో దిగి ట్రయిల్‌పై నడక ప్రారంభించారు. న్యూజెర్సీలోని పచ్చని ప్రకృతి ప్రదేశాల్లో ఒకటైన సౌర్‌లాండ్ మౌంటెన్ ప్రిజర్వ్.. దట్టమైన చెట్లు, బండరాళ్లు, పక్షుల కిలకిలా రావాలతో పాల్గొన్న వారికి సరికొత్త అనుభూతిని పంచింది. కుటుంబసమేతంగా వచ్చిన వారు చిన్నారులతో కలిసి నడుస్తూ కొత్త పరిచయాలతో, ప్రకృతి దృశ్యాలను ఫొటోల్లో బంధిస్తూ ఆనందంగా గడిపారు. తొలిసారి హైకింగ్‌కు వచ్చినవారు సైతం అనుభవజ్ఞుల ప్రోత్సాహంతో ట్రయిల్‌ను విజయవంతంగా పూర్తి చేశారు.

**పకడ్బందీ ఏర్పాట్లు.. భద్రతకు పెద్దపీట**

ఈ కార్యక్రమం కోసం తానా న్యూజెర్సీ బృందం పలు వారాల పాటు శ్రమించి ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేసింది. ఊహించిన దానికంటే అధిక స్పందనకు 200కు పైగా సభ్యులు రావడంతో పార్కింగ్, ట్రయిల్ మార్గదర్శనం, వాటర్ స్టేషన్లు, వలంటీర్ల సమన్వయంపై ప్రత్యేక దృష్టి సారించారు. నడక ప్రారంభానికి ముందు వార్మప్ వ్యాయామాలు చేయించడంతో పాటు, ట్రయిల్ పొడవునా వాటర్ స్టేషన్లు, ప్రథమ చికిత్సా సదుపాయాలు ఏర్పాటు చేశారు. అనుభవజ్ఞులైన వలంటీర్లు ఎవరూ వెనుకబడిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు.

**ఆకట్టుకున్న యువత భాగస్వామ్యం**

'మన యువత- మన వారసత్వం' అనే తానా భావనకు అనుగుణంగా ఈ కార్యక్రమంలో యువ వలంటీర్లు చురుకైన పాత్ర పోషించారు. ట్రయిల్ గైడెన్స్, వాటర్ స్టేషన్ల నిర్వహణ వంటి బాధ్యతలను యువత క్రమశిక్షణతో నిర్వహించి అందరి ప్రశంసలు అందుకున్నారు.



**నిర్వాహకుల కృతజ్ఞతలు**

ఈ కార్యక్రమ విజయానికి సహకరించిన ప్రతిఒక్కరికీ హైకింగ్ కోఆర్డినేటర్ దశరథ తలపనేని, యూత్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ చెరుకూరి కృతజ్ఞతలు తెలిపారు. అండగా నిలిచిన తానా ఫౌండేషన్ కోశాధికారి శ్రీనివాస్ ఓరుగంటి ప్రాంతీయ ప్రతినిధి సుధీర్ నారెపాలెపు, కోశాధికారి రాజా కసుకుర్తి, ఫౌండేషన్ ట్రస్టీ సతీష్ మేకా, శ్యామ్ ప్రసాద్ అంబటిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

**సమన్వయ బృందం**

తానా న్యూజెర్సీ టీమ్ సభ్యులు వెంకట్ ఏట్రింతల, భగత్ మారెళ్ల, డా.పద్మ చావా, చంద్ర తమ్మినీడి, సమత కోగంటి, హరిబాబు గంగవరపు, ప్రవీణ్ కల్వకొల్లు, రవి మాచెర్ల, భాను నల్లమోతు, రామకృష్ణ చెరుకూరి, ప్రశాంత్ తుంగం, మధు పరిటాల, శరత్ తాటిపాముల, రవి మోసమ్, రాజేష్ కల్లెంపూడి, శ్రీనివాస్ కురువిళ్ల, ప్రణతి కురువిళ్ల, త్రివేణి బోడెంపూడి, కోమలి మందలపు ఈ కార్యక్రమాన్ని సమర్థంగా సమన్వయపరిచారు.

**యువ వలంటీర్ల సేవలు**

ఆకాంక్ష తలపనేని, బవేష్ కల్లెంపూడి, నిత్యా చెరుకూరి, ఆరాధ్య చెరుకూరి, వంశీచంద్ నారెపాలెపు, వర్షాచంద్ నారెపాలెపు, సాయి పుసులూరి, హాసిని పుసులూరి, నవిత్ బాసన, విధిత బాసన, మేఘ చెరుకూరి, గీతిక మారెళ్ల ముందుండి సేవలందించారు. హైకింగ్ అనంతరం పాల్గొన్న వారికి రుచికరమైన అల్పాహారం అందించారు. ఎడిసన్‌లోని శ్రీ సాయిదత్త పీఠం- శివవిష్ణు ఆలయ ప్రధాన అర్చకులు రఘుశర్మ శంకరమంచి గారు, నాగేంద్ర సహాయ సహకారానికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

**తానా నాయకత్వం అభినందనలు**

కుటుంబ సమేతంగా ప్రకృతికి దగ్గరగా ఇటువంటి చక్కని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన న్యూజెర్సీ తానా బృందం, వలంటీర్లను, పాల్గొన్న ప్రవాసులను తానా అధ్యక్షుడు నరేన్ కొడాలి, కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ లావు, తానా ఫౌండేషన్ చైర్మన్ ప్రసాద నల్లూరి, తానా బోర్డు చైర్మన్ శ్రీనివాస్ నాగేంద్ర కొడాలి ప్రత్యేకంగా అభినందించారు. అమెరికాలో తెలుగు వారసత్వం, సాంస్కృతిక విలువలతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడంలో ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని, రాబోయేరోజుల్లో న్యూజెర్సీ వ్యాప్తంగా మరిన్ని విజ్ఞానదాయక, ఆహ్లాదకరమైన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తానా నాయకత్వం ప్రకటించింది.



## అమర్‌నాథ్ యాత్రికుల బస్సు బోల్తా

### - 16 మందికి గాయాలు

అమర్నాథ్ యాత్రికులతో వెళ్తున్న బస్సు బోల్తా పడడంతో 16మంది గాయాలపాలయ్యారు. వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటన హిమాచల్ ప్రదేశ్‌లోని కాంగ్రా జిల్లాలో చోటుచేసుకుంది. ఘటన జరిగిన సమయంలో బస్సులో మొత్తం 57మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. జమ్మూ నుంచి డెహ్రాడూన్‌కు వెళ్లేందుకు యాత్రికులు ఈ ప్రైవేట్ బస్సును అద్దెకు తీసుకున్నట్లు వెల్లడించారు. స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. డ్రైవర్ నియంత్రణకోల్పోవడంతో బస్సు రోడ్డుపక్కన ఉన్న సర్వీస్ రోడ్డుపై బోల్తా పడినట్లు ప్రాథమిక విచారణలో తేలిందన్నారు.


## షిర్డీ అన్న ప్రసాదంలో ప్రాంతీయ రుచులు



నిత్యం వేల మంది భక్తులకు ఉచితంగా భోజనం అందించే షిర్డీలో దేశంలోని వివిధ పాంతీయ ఆహార అభిరుచులకు అనుగుణంగా ప్రత్యేకవంటకాలను సిద్ధం చేస్తున్నారు. సాయిబాబా సంస్థాన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గోరక్ష గాడీల్కర్ పర్యవేక్షణలో భక్తుల అభిరుచులపై అధ్యయనం చేసి ప్రసాదాలయ వారపు మెనూను పునఃరూపకల్పన చేశారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచివచ్చే యాత్రికుల సంఖ్య,వారి ఆహారపు అలవాట్లను పరిగణనలోకి తీసుకుని ఈమెనూను రూపొందించారు. మహారాష్ట్ర భక్తుల కోసం ఆదివారం మట్కీ కూర, వరణ్ (పప్పు), అన్నం వడ్డిస్తుంటారు. గుజరాత్ నుంచి వచ్చే భక్తులకోసం వారానికి ఒకసారి సంప్రదాయ 'కఢీ-అన్నం'ఏర్పాటుచేస్తారు. దక్షిణ భారత భక్తులకు వారానికి రెండుసార్లు 'సాంబార్-అన్నం' అందిస్తున్నారు. ఉత్తర భారత భక్తులకు ఇంటి భోజనాన్ని గుర్తు చేసేలా 'రాజ్మా-అన్నం' మెనూలో చేర్చారు.

## చిల్లర లేదంటూ మంత్రినే బస్సు దిగిపొమ్మన్న కండక్టర్!

బెంగళూరు నగర బస్సు ప్రయాణికుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు కర్ణాటక రవాణా శాఖ మంత్రి బైరతి సురేశ్ మారువేషంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. శనివారం రాత్రి ముఖానికి మాస్క్ ధరించి సాధారణ ప్రయాణికుడిలా బెంగళూరు మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (బీఎంటీసీ) బస్సులో ఆయన ప్రయాణించారు. ఈసందర్భంగా మంత్రికి చేదు అనుభవం ఎదురైంది. చిల్లరలేదనే కారణంతో మంత్రిని కండక్టర్ బస్సు దిగిపోవాలని చెప్పడం చర్చనీయాంశమైంది. ఎవరూగుర్తు పట్టకుండా మాస్క్ ధరించిన ఆయన.. సాధారణ ప్రయాణికుడి మాదిరిగా నగరంలో పలు రూట్లలో అర్ధరాత్రి ప్రయాణించి రవాణా సేవలను పరిశీలించారు. ఈక్రమంలో విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఓ కండక్టర్, మరో డ్రైవర్‌ను సస్పెండ్ చేయాలని సిఫార్సు చేశారు.



తనిఖీల్లో భాగంగా బస్సు ఎక్కిన మంత్రి.. కండక్టర్‌కు రూ.100 ఇచ్చి రెండుటికెట్లు ఇవ్వమన్నారు. అయితే, కండక్టర్ మాత్రం తన వద్ద సరిపడా చిల్లర లేదని చెబు తూ బ్యాగును చూపించాడు. అక్కడితో ఆగకుండా, ఒక వేళ చిల్లర లేకుంటే బస్సు దిగిపోవాలని మంత్రికి సూచించాడు. ఓస్టాప్‌లో ప్రయాణికుడు చేయి చూపిన ప్పటికీ ముందు వెళ్తున్న బస్సు డ్రైవర్ ఆపకుండా వెళ్లి పోవడాన్ని మంత్రి గమనించారు. క్షేత్రస్థాయిలో ఆర్టీసీ సిబ్బంది తీరును గమనించిన ఆయన.. ఓ కండక్టర్, ఓ డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు.

# సకాలంలో సాయం అందిఉంటే.. ప్రాణ నష్టం తగ్గేది

### - వియత్నాం పడవ ప్రమాదంపై ప్రత్యక్షసాక్షి

వియత్నాం పడవ ప్రమాద సమయంలో ఆ దేశ అధికారులు, సిబ్బంది సకాలంలో సహాయ చర్యలు చేపట్టిఉంటే మరికొందరు బతికేవారని ప్రత్యక్ష సాక్షి ఒకరు చెప్పారు. వియత్నాంలో శనివారం పడవ బోల్తా పడిన ప్రమాదంలో 15మంది భారత పర్యాటకులు మృతిచెందారు. ఈ ఘటనపై ఈ టూర్లో భాగమైన ఏపీకి చెందిన ఒక ప్రత్యక్షసాక్షి పలు విషయాలు తెలిపారు. బోటు మునిగిన వెంటనే సహాయ చర్యలు అందలేదని, లేదంటే మరింత మంది బతికేవారని తెలిపారు.అపస్మారక స్థితికి చేరుకున్న వారికి వెంటనే ఎలాంటిప్రాథమిక చికిత్సగానీ,సీపీఆర్ గానీ చేయలేదని పేర్కొన్నారు. అక్కడి సిబ్బంది తక్షణమే స్పందించి ఉంటే ప్రమాద తీవ్రత తగ్గేదన్నారు.



**పెద్ద అల ఢీకొట్టడంతోనే..**

తీరానికి చేరుకుంటున్న సమయంలో ఒక పెద్ద అల ఢీకొట్టిందని మరో ప్రత్యక్ష సాక్షి తెలిపారు. దీంతో 20మంది సముద్రంలో పడగా, మిగతావారు అందులోనే చిక్కుకుపోయారని బోటులోఉన్న నిర్మల్ కుమార్ చెప్పారు. బోటు పూర్తిగా మూసివేసి ఉండని, దీంతో వెనకాల ఉన్నవారు బయటికి రాలేక పోయినట్లు వెల్లడించారు. తాను, తన స్నేహితుడు బోటుకు ముందు భాగంలో ఉండడంతో ప్రాణాలతో బయటపడ్డట్లు తెలిపారు. మరోవైపు ఈ ఘటనకు సంబంధించి అక్కడి ప్రభుత్వం విచారణకు ఆదేశించింది.

ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన 15 మంది పర్యాటకుల మృతదేహాలను స్వదేశానికి తరలించేందుకు అక్కడి భారత రాయబార కార్యాలయం చర్యలు చేపట్టింది.

**స్పీడ్ బోటు కెప్టెన్ అరెస్ట్**

వియత్నాంలో టూరిస్టు బోటు ప్రమాద ఘటనలో.. స్పీడ్ బోటు కెప్టెన్ పోలీసులు అరెస్టు చేశారు. నిబంధనలు ఉల్లంఘించి బోటు నడిపినందుకు గానూ అరెస్టు చేసినట్లు వెల్లడించారు. పరిస్థితులు బాగోలేవని తెలిసినా..పర్యాటకులను సముద్రంలోకి తీసుకెళ్లాడని అతడిపై ఆరోపణలువస్తున్నాయి.మరోవైపు ఆకస్మికంగా మారిన వాతావరణం కూడా ప్రమాదానికి కారణమేనని అక్కడి మీడియా వెల్లడించింది. ప్రమాద సమయంలో వర్షం లేనప్పటికీ.. అలల తీవ్రత మాత్రం ఉధృతంగా ఉన్నట్లు సహాయక చర్యలుచేపట్టిన ఇతర బోట్ల సిబ్బంది చెబుతున్నారు. లైఫ్ జాకెట్లు వేసుకుంటే మరణాల సంఖ్య తగ్గేదని అంటున్నారు. తాజా ఘటన నేపథ్యంలో పలు టూరిజం సంస్థలు స్పీడ్ బోట్ సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేశాయి

# మిషన్ 5 మిలియన్ ట్రీస్..

### - అహ్మదాబాద్‌లో ప్రారంభించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా





పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఆదివారం సరికొత్త హరిత విప్లవం ప్రారంభమైంది. అహ్మదాబాద్ నగరం అంతటా 50 లక్షల మొక్కలను నాటడమే లక్ష్యంగా పెట్టుకున్న 'మిషన్ 5 మిలియన్ ట్రీస్' కార్యక్రమాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధికారికంగా ప్రారంభించారు. నగరంలోని సైన్స్ సిటీ ప్రాంతంలో జరిగిన ఈ సామూహిక ప్లాంటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (ఏఎంసీ) చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించడంతో పాటు, పలు ప్లాంటేషన్ ప్రాజెక్టులకు అమిత్ షా శంకుస్థాపన చేశారు. అనంతరం ఏఎంటీఎస్ బస్సులను కూడా ఆయన జెండా ఊపి ప్రారంభించారు.

**ప్రజల భాగస్వామ్యంతో..**

ఈ పర్యావరణ ఉద్యమంలో సాధారణ ప్రజలను కూడా భాగస్వాములను చేయడానికి ఏఎంసీ సరికొత్త వ్యూహాలను అమలు చేస్తోంది. ఏఎంసీ సేవా..మొబైల్ అప్లికేషన్ ద్వారా 'గ్రీన్ వాలంటీర్', 'మెమోరియల్ పార్క్' వంటి వినూత్న కార్యక్రమాలను ప్రమోట్ చేస్తున్నారు.

నగరంలో నివాస ప్రాంతాలను 'గ్రీన్ సొసైటీలు'గా మార్చడానికి ఒక ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించారు. తమ ఇళ్లలో లేదా సొసైటీ ఆవరణలో మొక్కలు నాటాలనుకునే పౌరులు ఏఎంసీ సేవా.. యాప్ ద్వారా రిజిస్టర్ చేసుకోవచ్చు. అలా రిజిస్టర్ చేసుకున్న వారి ఇళ్లకు అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బృందాలు స్వయంగా వచ్చి ఉచితంగా మొక్కలు నాటుతాయని గుజరాత్ ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడించింది.

# 20 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

### - 19న ఢిల్లీలో అఖిలపక్ష సమావేశం

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల ప్రారంభానికి ఒక రోజు ముందు, ఈ నెల 19న ఉదయం 11 గంటలకు అఖిలపక్ష సమావేశానికి కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చింది. ఈభేటీలో ప్రభుత్వం తన ఎజెండాను వివరించనుండగా, ప్రతిపక్షాలు తాము సభలో లేవనెత్తే కీలక అంశాలను ప్రస్తావించే అవకాశం ఉంది. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సోషల్‌మీడియా వేదికగా తెలిపిన వివరాల ప్రకారం..రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఆమోదంతో ఈవర్షాకాల సమావేశాలు జులై 20నుంచి ఆగస్టు 13వరకు జరగనున్నాయి. దేశ ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై అర్థవంతమైన చర్చలు, నిర్ణయాలు ఈ సమావేశాల్లో జరుగుతాయని ఆయన పేర్కొన్నారు.

**బలపడుతున్న ఎన్డీయే కూటమి**

ఈసారి పార్లమెంట్ సమావేశాలు ఉత్కంఠభరితంగా సాగే సూచనలు కనిపిస్తున్నాయి. ఇటీవలి కాలంలో పలు ప్రతిపక్ష పార్టీలలో వచ్చిన అంతర్గత మార్పులు, చీలికలు సభలో కొత్త సమీకరణాలకు దారితీయనున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ)లో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. లోక్‌సభలో ఆ పార్టీకి చెందిన 20 మంది ఎంపీలు 'నేషనల్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా'లో విలీనమయ్యారు. వీరంతా లోక్‌సభలో తమకు ప్రత్యేక సిట్టింగ్ ఏర్పాట్లు చేయాలని కోరారు. అలాగే, ముగ్గురు రాజ్యసభ ఎంపీలూ తమ పదవులకు రాజీనామా చేసి బీజేపీలో చేరారు. అటు శివసేన (యూబీటీ) ఉద్ధవ్ ఠాక్రే వర్గానికి చెందిన ఆరుగురు లోక్‌సభ ఎంపీలు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏకనాథ్ షిండే నేతృత్వంలోని శివసేనలో చేరారు. ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఏడుగురు రాజ్యసభ ఎంపీలు అంతకుముందే బీజేపీ గూటికి చేరడం గమనార్హం.



ఈ సమావేశాల్లో పలు కీలక అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు ప్రతిపక్షాలు వ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నాయి. భారీ ఎజెండాతో కేంద్ర ప్రభుత్వం, పదునైన అస్త్రాలతో ప్రతిపక్షాలు సిద్ధమవుతుండటంతో.. దాదాపు మూడు వారాలపాటు ఈ వర్షాకాల సమావేశాలు అత్యంత వేడిగా సాగడం ఖాయంగా కనిపిస్తోంది.

చైతన్యరథం

# మళ్లీ ఉద్రిక్తంగా పశ్చిమాసియా



- హర్మూజ్ జలసంధి మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటన
- వాణిజ్య నౌకలపై దాడులు
- ప్రతిగా క్షిపణులతో విరుచుకుపడ్డ అమెరికా
- గల్ఫ్‌లోని యూఎస్ స్థావరాలపై ఇరాన్ దాడులు

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత పెరుగుతున్నాయి. సైప్రస్ జెండాతో హర్మూజ్ జలసంధితో అనధికార మార్గంలో ప్రయాణిస్తున్న ఓ నౌకపై తమ సైన్యం కాల్పులు జరిపిందని.. ఈ జలసంధిని మరోసారి మూసివేస్తునట్లు ఇరాన్ ప్రకటించింది. ఈ దాడి కారణంగా నౌకలోని సిబ్బంది ఒకరు మృతి చెందినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ ధ్రువీకరించింది. ఇరాన్ ఓ తప్పుడు నిర్ణయం తీసుకుందని.. దానికి తగిన మూల్యం చెల్లించుకుంటుందని అమెరికా రక్షణ మంత్రి హెగ్సెత్ హెచ్చరించారు.

### ఇరాన్ పై అమెరికా దాడులు..

వాణిజ్య నౌకలపై ఇరాన్ దాడులపై తీవ్రంగా స్పందించిన అమెరికా క్షిపణులతో విరుచుకు పడింది. టెహ్రాన్‌పై మూడో విడత దాడులు పూర్తి చేశామని యూఎస్ సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. మొత్తం 140 టార్గెట్లను ధ్వంసం చేసినట్లు వెల్లడించింది. బుషెహర్ ప్రావిన్స్‌లో జరిపిన దాడుల్లో ఒక సైనిక స్థావరంతో సహా పలు ప్రాంతాలు దెబ్బతిన్నట్లు సమాచారం. హర్మూజ్ తీరంలోని రెండు పట్టణాలపై అమెరికా దాడుల కారణంగా 10 చోట్ల భారీ పేలుళ్లు సంభవించినట్లు ఇరాన్ వెల్లడించింది. కాగా తాజా దాడులతో ఇరాన్ గగనతల రక్షణ వ్యవస్థలు అప్రమత్తమయ్యాయని ప్రభుత్వ మీడియా వర్గాలు వెల్లడించాయి.

హర్మూజ్‌పై ఇరాన్ ఆంక్షల ప్రకటన వెలువడిన వెంటనే అమెరికా గట్టిగా తిప్పికొట్టింది. హర్మూజ్ జలసంధి అనేది అంతర్జాతీయ జలమార్గం. చట్టబద్ధంగా ప్రయాణించే అన్ని నౌకలకు ఇది తెరిచే ఉంటుంది. ఈ జలసంధి ఇరాన్ నియంత్రణలో లేదు. అక్కడ షిప్పింగ్ ట్రాఫిక్ యథావిధిగా సాగుతోందని యూఎస్ సెంట్రల్ కమాండ్ తేల్చి చెప్పింది. అంతేకాదు, ఇరాన్ చేస్తున్న బెదిరింపులను తరిమికొట్టడానికి, సముద్ర మార్గాల్లో స్వేచ్ఛా రవాణాను కాపాడటానికి అమెరికా దళాలు ఆ ప్రాంతంలో పూర్తిగా సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేసింది.

### కువైట్..బహ్రెయిన్లపై ప్రతీకార దాడులు..

అమెరికా దాడులకు ప్రతీకారంగా కువైట్.. బహ్రెయిన్, ఖతార్లలోని అమెరికా సైనిక స్థావరాల పై డ్రోన్ దాడులు చేపట్టినట్లు ఇరాన్ సైన్యం ప్రకటించింది. కువైట్..బహ్రెయిన్‌లలోని యూఎస్ వైమానిక రక్షణ వ్యవస్థలు, ఆయుధ డిపో, రాడార్ స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపింది. ఈ దాడులతో బహ్రెయిన్ అంతటా సైరన్లు మోగుతున్నట్లు స్థానికమీడియా వెల్లడించింది. దోహాలో భారీ పేలుళ్ల వినిపిస్తుండడంతో ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని అంతర్గతవ్యవహారాల మంత్రిత్వ శాఖ హెచ్చరిక జారీ చేసింది. ప్రాంతీయ ఉద్రిక్తతల నేపథ్యంలో భద్రతా చర్యలు కట్టుదిట్టం చేస్తున్నట్లు గల్ఫ్ దేశాలు ప్రకటించాయి. క్షిపణి ముప్పును ఎదుర్కోవడానికి తమ గగనతల రక్షణ వ్యవస్థలు చురుగ్గా ప్రతిస్పందిస్తున్నాయని యూఏఈ వెల్లడించింది.

### ఖతార్‌లోని స్థావరాలపై

ఖతార్ లోని అల్ ఉదైద్ వైమానిక స్థావరంపై క్షిపణి దాడులు చేసినట్లు ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జీసీ వెల్లడించింది. ఆ స్థావరంలోని యుద్ధ విమానాల నిర్వహణ కేంద్రం కమాండ్-అండ్-కంట్రోల్ వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేసినట్లు పేర్కొంది. జోర్డాన్లోని ప్రిన్స్ హసన్ ఎయిర్ బేస్ లో ఉన్న అమెరికా సైనిక స్థావరాలపైనా క్షిపణులు ప్రయోగించినట్లు తెలిపింది. ఆ బేస్‌లోని కమాండ్-అండ్-కంట్రోల్ సెంటర్‌తో పాటు ఎంక్యూ-9 డ్రోన్లు ఉన్న హ్యాంగర్లను నాశనం చేశామంది. అయితే ఘటనలపై అమెరికా.. ఖతార్ అధికారుల నుంచి ఎటువంటి అధికారిక ప్రకటన రాలేదు.

### దుఖ్ ఓడరేవు లక్ష్యంగా దాడులు ..

ఒమన్ లోని దుఖ్ ఓడరేవుపై ఇరాన్ భారీ దాడులు చేసింది. ఈ దాడుల్లో అమెరికా విమాన వాహక నౌకలు ఉపయోగించే లాజిస్టిక్స్ సహాయ కేంద్రాలు, ఇంధనం నింపే కేంద్రాలు ధ్వంసమయ్యాయి. అమెరికా బాంబు దాడులకు స్పందనగా ఒమన్‌పై మూడో దశ దాడులు ప్రారంభించినట్లు ఐఆర్జీసీ వెల్లడించింది. కాగా దుఖ్ భారత్‌కు కీలకమైన ఓడరేవు. ఇక్కడి నుంచి పెద్ద ఎత్తున చమురు సరఫరా అవుతుంది.

### ఏకపక్ష ఒప్పందాల శకం ముగిసింది: మహమ్మద్ ఘాలిబాఫ్

ఏకపక్ష ఒప్పందాల శకం ముగిసిందని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ మాలిబాఫ్ పేర్కొన్నారు. మాట నిలబెట్టుకోవాలని.. లేదంటే మూల్యం చెల్లించడానికి సిద్ధం కావాలని పేర్కొన్నారు.

### రంగంలోకి పాక్

ఇరుదేశాల మధ్య శాంతి ఒప్పందం కుదిర్చిన పాకిస్థాన్ మళ్లీ రంగంలోకి దిగింది. సంయమనం పాటించాలని, ఒప్పందం అమలుకు సహకరించాలని రెండు దేశాలనూ కోరింది. పరస్పర దాడుల నేపథ్యంలో పాకిస్థాన్ డిప్యూటీ ప్రధాని, విదేశాంగ శాఖ మంత్రి మహ్మద్ ఇషాక్ దార్... ఇరాన్ విదేశాంగశాఖ మంత్రి అబ్బాస్ అరాగ్చీతో అత్యవసరంగా మాట్లాడారు. తాజా పరిస్థితులపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు అరాగ్చీ సుముఖత వ్యక్తం చేసినట్లు పాక్ విదేశాంగశాఖ ప్రకటన విడుదల చేసింది. తాజా పరిస్థితులపై నేతలు తమ అభిప్రాయలను పంచుకున్నారు. జూన్ నెలలో జరిగిన అవగాహన ఒప్పందంలో అంగీకరించిన విధంగా.. ఉద్రిక్తతలు తగ్గించే మార్గాన్ని అనుసరించాలని స్పష్టంగా చెప్పారు" అని పాక్ విదేశాంగశాఖ తెలిపింది. చర్చల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయని ఈసందర్భంగా దార్ వ్యాఖ్యానించారు. ఉద్రిక్తతలు తగ్గించేలా ఇరుదేశాల మధ్య మధ్యవర్తిత్వానికి పాక్ కృషి చేస్తోందని చెప్పారు.

## రష్యా చమురు శుద్ధి కర్మాగారాలే లక్ష్యం

### - డ్రోన్‌లతో ఉక్రెయిన్ దాడులు

రష్యా చమురు శుద్ధి కర్మాగారాలపై ఉక్రెయిన్ మరోసారి దాడులు చేసింది. సమారా ప్రాంతంతో పాటు అజోవ్-బ్లాక్ సీ కెనాల్‌పై ఆదివారం దాడులు చేసింది. సమారా ప్రాంతంలోని నివాస సముదాయాలు, ఒక పారిశ్రామిక వాడపై దాడి జరిగిందని స్థానిక గవర్నర్ తెలిపారు. రష్యా ఇంధన రంగ దిగ్గజం రాస్‌నెఫ్ట్‌కు చెందిన సిజ్రాన్ ఆయిల్ రిఫైనరీపై ఉక్రెయిన్ దాడి చేసిందని మీడియాలో కథనాలు వెలువడ్డాయి. సమారా రీజియన్లోని సిజ్రాన్ చమురు శుద్ధి కర్మాగారంపై కీవ్ డ్రోన్లు మెరుపు దాడి చేశాయి. దీంతో ఆయిల్ రిఫైనరీకి భారీ నష్టం వాటిల్లింది. ఈ రిఫైనరీ ఏటా 8.5 మిలియన్ మెట్రిక్ టన్నుల చమురును ప్రాసెస్ చేయగలదు. ఇక్కడి నుంచి సమారా రీజియన్ కు అవసరమైన పెట్రోల్, డీజిల్, ఏవియేషన్ ఫ్యూయల్ వెళతాయి. వీటిని రష్యా సైనిక దళాలు కూడా వినియోగిస్తాయి. దీనిని రాస్‌నెఫ్ట్ కార్పొరేషన్ నిర్వహిస్తోంది. తాజా దాడితో ఇక్కడ కార్యకలాపాలను నిలిపివేశారు. గతంలో ఈ రిఫైనరీని లక్ష్యంగా చేసుకొని ఏప్రిల్ 18, మే 11వ తేదీల్లో కూడా ఉక్రెయిన్ దాడులు చేసింది. ఆయిల్ రిఫైనరీని టార్గెట్ చేశామని ఉక్రెయిన్ మిలిటరీ కూడా ప్రకటించింది. ఇంధన రంగాన్ని దెబ్బతీసి రష్యాను ఆర్థికంగా బలహీనపరచడమే తమ లక్ష్యమని పేర్కొంది. యుద్ధాన్ని కొనసాగించేందుకు రష్యాకు ఇంధన రంగ నిధులే కీలకమని పేర్కొంది.

ఇక అజోవ్-బ్లాక్ సీ కెనాల్‌లోని ఒక ఆయిల్ ట్యాంకర్‌పై కూడా ఉక్రెయిన్ డ్రోన్ దాడి నిర్వహించింది. దాడి సమయంలో ఆయిల్ ట్యాంకర్‌లో ఎలాంటి ఇంధనం లేదని రష్యా అధికారులు చెప్పారు. అది ఖాళీగా తిరిగొస్తోందని అన్నారు. ఈ దాడిలో ఎలాంటి ప్రాణనష్టం కూడా జరగలేదని చెప్పారు. ఇప్పటివరకూ అజోవ్-బ్లాక్ సీ పరిధిలో సుమారు 40 వరకూ ట్యాంకర్‌లపై ఉక్రెయిన్ దాడి చేసినట్టు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ముఖ్యంగా రష్యా ఆధీనంలోని క్రిమియాకు ఇంధన సరఫరాను నిలిపివేసేందుకు ఉక్రెయిన్ ఈ దాడులు చేసింది. ఫలితంగా క్రిమియాలో పలుమార్లు ఇంధన కొరత ఏర్పడటంతో అక్కడి అధికారులు ఎమర్జెన్సీని ప్రకటించాల్సి వచ్చింది.

మరోవైపు, రష్యా కూడా ఉక్రెయిన్‌లోని పలు పట్టణాలు, నగరాలపై మిసైల్ దాడులను కొనసాగిస్తోంది. మిసైల్ దాడులను దీటుగా అడ్డుకోలేని ఉక్రెయిన్ రష్యా బలహీనతను ఆసరా చేసుకుని వ్యూహాత్మక దాడులు చేస్తోంది. ఇప్పటికే ఉక్రెయిన్ దాడుల కారణంగా రష్యా చమురు శుద్ధి సామర్థ్యం 20%-40% వరకు పడిపోయింది. ఇప్పటికే ఆ దేశంలో చమురు సంక్షోభం సెగ 5 కోట్ల మందిని తాకింది. తాజాగా తాము ఉక్రెయిన్‌లోని ఒడెస్సా, చోర్నోమోర్స్క్ పోర్టులపై దాడి చేసినట్టు రష్యా మిలిటరీ తెలిపింది.





## ఇరాన్ దాడుల్లో భారతీయుడు గల్లంతు

### - తీవ్రంగా ఖండించిన విదేశాంగశాఖ

ఒమన్ తీరం వద్ద హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌక జీఎఫ్ఎస్ గెలాక్సీపై ఇరాన్ చేసిన దాడిలో ఒక భారతీయుడు గల్లంతయ్యాడు. ఈదాడిని భారత్ తీవ్రంగా ఖండించింది. సైప్రస్ జెండాతో వెళ్తున్న ఈ నౌకలో మొత్తం 11 మంది భారతీయులు ఉండగా.. వారిలో 10 మందిని రక్షించారు. ఈ విషయాన్ని భారత దౌత్య కార్యాలయం ధ్రువీకరించింది. వాణిజ్య నౌక జీఎఫ్ఎస్ గెలాక్సీపై ఒమన్ తీరంలో దాడిచేయడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. దీనిలో ఉన్న 11మంది భారతీయుల్లో 10మందిని రక్షించారు. ఒకరి జాడ గల్లంతైంది. ఒమన్‌లోని మాదౌత్య కార్యాలయం పరిస్థితిని జాగ్రత్తగా గమనిస్తోంది. గాలింపుచర్యల్లో ఒమన్ ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకుంటోంది. ఒమన్ ప్రభుత్వం అందించిన సాయానికి ధన్యవాదాలు అని భారత విదేశాంగశాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. జీఎఫ్ఎస్ గెలాక్సీ నౌకపై ఇరాన్ దాడి చేయడంతో భారీగా మంటలు వ్యాపించాయి. దీంతో సిబ్బంది ఆ నౌకను వదిలేసి ఒక చిన్న లైఫ్‌బోట్‌లో బయటపడ్డారు. నౌక ఇంజిన్ రూమ్ తీవ్రంగా దెబ్బతింది. ఈ ఘటనతో హర్మూజ్ జలసంధి ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారిపోయింది.

## ఖమేనీ అంత్యక్రియల్లో ముసుగువ్యక్తి ఎవరు?



ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియల్లో పాల్గొన్న ఒక గుర్తు తెలియని వ్యక్తి ఎవరనేది చర్చనీయాంశంగా మారింది. ఈ కార్యక్రమంలో ఓ వ్యక్తి ముఖానికి మాస్క్ వేసుకుని ప్రముఖుని మాదిరిగా వ్యవహరించడం సహా ఆ కుటుంబంలోని పసిబిడ్డ మృతదేహాన్నీ మోయడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. బేస్‌బాల్ క్యాప్,ముఖానికి నల్లటి ముసుగు ధరించి ఉన్న ఆ వ్యక్తి ఫొటోలు సోషల్ మీడియాలోనూ తెగ వైరల్ అవుతున్నాయి.ముఖానికి మాస్క్‌వేసుకుని వచ్చినఆ వ్యక్తి బహుశా అలీ ఖమేనీ కుమారుడు, ప్రస్తుత సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ అయి ఉండొచ్చనే ప్రచారం జోరుగా సాగుతోంది.తండ్రి అంత్యక్రియల్లో పాల్గొనేందుకు కావాలనే ఇలా రహస్యంగా వచ్చి ఉంటారని పలువురు భావిస్తున్నారు.అయితే..ముసుగులో ఉన్న ఆ వ్యక్తి అయతుల్లా అలీ ఖమేనీ పెద్ద మనవడు(పెద్ద కుమారుడైన ముస్తఫా తనయుడు) మహమ్మద్ జావెద్ ఖమేనీ అని ఇరాన్‌కు చెందిన ఓ అంతర్జాతీయ మీడియా సంస్థ వెల్లడించింది. ఫిబ్రవరి 28న అమెరికా చేసిన దాడిలో జావెద్ శరీరం కాలిపోయిందని, అందువల్లే ఇలా మాస్క్ ధరించారని పేర్కొంది.అయితే ఈప్రచారంపై ఇరాన్ నుంచి ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు.

### త్వరలో ప్రజల ముందుకు మొజ్తబా ఖమేనీ!

ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ త్వరలో ప్రజల ముందుకు రానున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. జులై 23న టెహ్రాన్‌లో మాజీ సుప్రీం లీడర్ అయతుల్లా అలీఖమేనీ స్మారక సభను మొజ్తబా నిర్వహించనున్నారని సమాచారం. సాయంత్రం5 నుంచి 7గంటల మధ్యలో నిర్వహించే ఈ కార్యక్రమంలో దేశంలోని కీలక నేతలందరూ పాల్గొంటారని వారు తెలిపారు. సుప్రీం లీడర్‌గా బాధ్యతలుచేపట్టినప్పటి నుంచి మొజ్తబా ఖమేనీ బహిరంగంగా కనిపించట్లేదు. భద్రత దృష్ట్యా ఇటీవల నిర్వహించిన తండ్రి అంత్యక్రియలకు కూడా దూరంగా ఉన్నారు. రెండువారాల కిందట తన సతీమణి అంత్యక్రియల్లోనూ మొజ్తబా కనిపించలేదు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు ఉండగా వీరిలో ఒకరు ఫిబ్రవరి 28నాటి అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో ప్రాణాలు కోల్పోయారు. ఆదాడుల్లో తీవ్రంగా గాయపడిన మొజ్తబా చికిత్స తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.



## నార్వేకు ఇంగ్లాండ్ చెక్

**- క్వార్టర్స్‌లో 2-1తేడాతో గెలుపు**

ఫిఫా వరల్డ్‌కప్ క్వార్టర్ ఫైనల్లో భారీ అంచనాలతో బరిలోకిదిగిన నార్వేకు ఇంగ్లాండ్ చెక్ పెట్టింది. ఎర్లింగ్ హాలాండ్ తమజట్టును గెలిపిస్తాడని నార్వే అభిమానులు ఆశించారు. కానీ, అతడికి ఇంగ్లాండ్ ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు. 36వ నిమిషంలో నార్వే ఆటగాడు ఆర్టీస్ గోల్ కొట్టాడు. దీంతో ఆరంభం బాగానే ఉందనిపించింది. కాసేపటికే ఇంగ్లాండ్ స్టార్ జుడె బెల్లింగ్హామ్ గోల్‌తో స్కోర్లు సమమయ్యాయి. ఆ తర్వా త ఇరు జట్లూ గోల్స్ కోసం పోరాడాయి. ఆట అదనపు సమయంలో మళ్లీ బెల్లింగ్హామ్(93వ నిమిషం) గోల్ కొట్టి ఇంగ్లాండ్ కు 2-1తేడాతో విజయాన్ని అందించాడు. దీంతో ఇంగ్లాండ్ సెమీస్‌కు దూసుకెళ్లింది.

### స్వయంకృతపరాధమే..

ఈ మ్యాచ్‌లో స్వయంకృతాపరాధమే నార్వే జట్టు పరాజయానికి కారణంగా తెలుస్తోంది. తొలుత నార్వేనే గోల్ చేసి ఆధిక్యం సాధించింది. ఇంగ్లాండ్ కూడా దూసుకొచ్చి గోల్ కొట్టడంతో స్కోర్లు సమమయ్యాయి. ఆ తర్వాత కాసేపటికే మళ్లీ గోల్ చేసే అవకాశం నార్వేకు వచ్చింది.కానీ,నార్వే ఆటగాడు అలెక్సాండర్ సార్లోత్ బంతిని స్టార్ ప్లేయర్ ఎర్లింగ్ హాలాండ్‌కు పాస్ చేయకుండా ఆలస్యం చేశాడు. అప్పటికి ఇంగ్లాండ్ డిఫెండర్ ఒక్కరు మాత్రమే వీరిద్దరి మధ్య ఉన్నాడు. నార్వే తరఫున ప్రపంచ కప్‌లో అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడు హాలాండ్ వద్దకు బంతి వెళ్లి ఉంటే కచ్చితంగా గోల్ చేసేవాడే. కానీ, సార్లోత్ ఘోర తప్పిదంతో నార్వే భారీ మూల్యమే చెల్లించుకుంది. స్వయంగా గోల్ కొట్టేందుకు సార్లోత్ ప్రయత్నించి విఫలమయ్యాడు. అప్పటికే ఒక గోల్ ఫౌల్ కావడంతో నార్వే అవకాశాలు తగ్గిపోయాయి. 55వ నిమిషంలో ఆ జట్టు ప్లేయర్ కొట్టిన గోల్‌ను రిఫరీ ఫౌల్‌గా ప్రకటించటం నార్వే అవకాశాలను దెబ్బతీసింది.

## టీ 20ల్లో దిగజారిన భారత్ ర్యాంక్

వరుసగా ఆరు టీ20 మ్యాచుల్లో ఓడి అత్యంత చెత్త రికార్డును మూటగట్టుకొన్న టీమ్‌ఇండియాకు మరో షాక్ తగిలింది. 1600 రోజులకు పైగా ఐసీసీ టీ20 ర్యాంకుల్లో నంబర్‌వన్‌గా ఉన్న భారత్ కిందికి దిగజారింది. శ్రేయస్ అయ్యర్ నాయకత్వంలోని టీమ్ ఇండియా ఐర్లాండ్, ఇంగ్లాండ్ చేతిలో టీ 20 సిరీస్‌లను కోల్పోవటంతో ఇంగ్లాండ్ అగ్రస్థానంలోకి దూసుకొచ్చింది. ఇంగ్లాండ్‌తో కనీసం ఆఖరి మ్యాచ్లోనైనా భారత్ గెలిచి ఉంటే టాప్ ర్యాంకును కాపాడుకొనే అవకాశం ఉండేది. భారీ స్కోర్లు నమోదైన ఈ మ్యాచ్లో టీమ్ ఇండియా 56 పరుగుల తేడాతో ఓడింది. ఈ క్రమంలో సుదీర్ఘ కాలంగా ఉన్న అగ్రస్థానం ఘనత చేజారింది.

టీమ్ ఇండియా 2022 ఫిబ్రవరిలో నంబర్‌వన్ స్థానానికి చేరింది. అప్పట్నుంచి ద్వైపాక్షిక సిరీసుల్లో మెరుగ్గా రాణించింది. రెండు టీ20 ప్రపంచ కప్‌లను నెగ్గింది. ఆసియా కప్‌నూ సొంతం చేసుకుంది. దీంతో అగ్రస్థానం దాదాపు 1600 రోజులకు పైగా పదిలంగా ఉంది. ఎప్పుడైతే ఐర్లాండ్ సిరీస్‌ను కోల్పోయిందో.. అప్పట్నుంచి రేటింగ్ పడిపోవడం మొదలైంది. ఇప్పుడు ఇంగ్లాండ్ ఐదు టీ20ల సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేయడంతో భారత్ (268) టాప్ ర్యాంకునూ కోల్పోయింది. మరోవైపు ఇంగ్లాండ్ (268) తన రేటింగ్‌ను మెరుగుపర్చుకుంది. రేటింగ్ పరంగా ఇరు జట్లూ సమంగా ఉన్నప్పటికీ.. సిరీస్‌ను ఇంగ్లాండ్ నెగ్గడంతో అగ్రస్థానం దక్కించుకుంది.

### ఇప్పటికైతే వీరిద్దరే టాప్..

ఐసీసీ టీ20 బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో భారత ప్లేయర్లు ఇషాన్ కిషన్ (897), అభిషేక్ శర్మ (881) టాప్-2లో ఉన్నారు. ఇంగ్లాండ్ సిరీస్ లోనూ వీరిద్దరూ మెరుగైన ఆటతీరే ప్రదర్శించారు. బౌలింగ్ విభాగంలో భారత్ నుంచి వరుణ్ చక్రవర్తి (697), బుమ్రా (668) మాత్రమే టాప్-10లో ఉన్నారు.

# లార్డ్స్‌లో మన అమ్మాయిల విజృంభణ

- **ఇంగ్లాండ్‌పై ఏకైక టెస్ట్‌లో విజయం దిశగా టీమిండియా**
- **సెంచరీతో చరిత్ర సృష్టించిన యస్తిక భాటియా**

ఇంగ్లాండ్, భారత్ మహిళల జట్ల మధ్య జరుగుతున్న చరిత్రాత్మక లార్డ్స్ టెస్టులో టీమిండియా ఘన విజయం దిశగా దూసుకుపోతోంది. 457 పరుగుల లక్ష్య ఛేదనలో ఇంగ్లాండ్ ఎదురీదుతోంది. మూడో రోజు ఆదివారం కడపటి వార్తలు అందే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 36 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 94 పరుగులు మాత్రమే చేసి ఓటమి దిశగా సాగుతోంది. భారత బౌలర్లలో సయాలి సతరే, క్రాంతి గౌడ్ రెండేసి వికెట్లు తీయగా స్నేహరాణా ఒక వికెట్ తీసింది.

అంతకు ముందు ఇంగ్లాండ్ ముందు భారత మహిళల క్రికెట్ జట్టు కొండంత లక్ష్యాన్ని ఉంచింది. రెండో ఇన్నింగ్స్‌లో టీమిండియా 341-7 స్కోర్ వద్ద ఇన్నింగ్సును డిక్లేర్ చేసి ఇంగ్లాండ్‌కు 457 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. యస్తిక భాటియా (113) సూపర్ సెంచరీతో, ఆఖర్లో రిచా ఘోష్ (50 నాటౌట్) మెరుపు అర్ధ శతకంతో చెలరేగారు. స్మృతి మంధాన (70) అర్ధ సెంచరీతో సత్తా చాటింది. ఇంగ్లండ్ బౌలర్లలో సోఫీ ఎక్లెస్టోన్ 5 వికెట్లతో రాణించింది.

భారత్ తొలి ఇన్నింగ్స్ లో 285 పరుగులు చేసింది. స్మృతి మంధాన (83), హర్మన్‌ప్రీత్ కౌర్ (58), దీప్తి శర్మ (57) అర్ధ సెంచరీలతో రాణించారు. తరువాత క్రాంతి గౌడ్ (17-7-37-5) ధాటికి ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 170 పరుగులకే ఆలౌటైంది. క్రాంతికి జతగా సయాలి సతరే (2-40), స్నేహ్ రాణా (2-41), దీప్తి శర్మ (1-10) కూడా రాణించారు. ఇంగ్లాండ్ ఇన్నింగ్స్‌లో యామీ జోన్స్ (52) ఒక్కరే అర్ధ సెంచరీతో రాణించగా.. కెప్టెన్ నాట్ సీవర్ బ్రంట్ (44) ఓ మోస్తరు స్కోర్ చేసింది.

### యస్తిక సరికొత్త చరిత్ర

లార్డ్స్ మైదానంలో భారత మహిళల క్రికెట్ జట్టు వికెట్ కీపర్ బ్యాటర్ యస్తిక భాటియా చరిత్ర సృష్టించింది. రెండో ఇన్నింగ్స్‌లో సెంచరీతో అదరగొట్టి 153 బంతుల్లో 113 పరుగులు చేసిన యస్తికా టెస్టుల్లో తొలి శతకం సాధించింది. అంతే కాకుండా లార్డ్స్ మైదానంలో సెంచరీ చేసిన తొలి మహిళా క్రికెటర్‌గా యాస్తికా నిలిచింది. ఈ ఘనతతో ప్రతిష్ఠాత్మక లార్డ్స్ ఆనర్స్ బోర్డులో తన పేరును చిరస్థాయిగా లిఖించుకుంది.

ఈ మ్యాచ్లో ఐదు వికెట్ల ఘనతతో టీమిండియా బౌలర్ క్రాంతి గౌడ్ కూడా ప్రతిష్ఠాత్మక లార్డ్స్ ఆనర్స్ బోర్డులో చోటు దక్కించుకున్న విషయం తెలిసిందే. లార్డ్స్ మైదానంలో తొలి ఐదు వికెట్ల ప్రదర్శన నమోదు చేసిన బౌలర్‌గా క్రాంతి.. తొలి సెంచరీ చేసిన బ్యాటర్‌గా యస్తిక రికార్డు సృష్టించారు.




# అర్జెంటీనా దూకుడు

**- స్విట్జర్లాండ్‌పై విజయంతో ఫిఫా వరల్డ్‌కప్ సెమీస్‌కు**

ఫిఫా వరల్డ్‌కప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనా మరోసారి సత్తా చాటింది. ఫిఫా ప్రపంచ కప్ 2026 క్వార్టర్ ఫైనల్లో స్విట్జర్లాండ్‌పై 1-3 తేడాతో ఘన విజయం సాధించింది. నిర్ణీత సమయంలో ఒక గోల్ చేసిన అర్జెంటీనా.. అదనపు సమయంలో మరో రెండు గోల్స్ చేసి ప్రత్యర్థిపై పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. దీంతో ఆ జట్టు సెమీ ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఫిఫా ప్రపంచ కప్‌లో వరుసగా రెండుసార్లు సెమీస్ చేరిన జట్టుగా రికార్డు నెలకొల్పింది. తమ చిరకాల ప్రత్యర్థి ఇంగ్లండ్‌తో సెమీస్‌లో బుధవారం అర్జెంటీనా తలపడనుంది.



మ్యాచ్ ఆరంభం నుంచే అర్జెంటీనా ఆధిపత్యం ప్రదర్శించింది. 10వ నిమిషంలో లియోనెల్ మెస్సి అందించిన కార్నర్‌ను అలెక్సిస్ మాక్ అలిస్టర్ అద్భుత హెడర్‌తో గోల్‌గా మలిచి జట్టుకు ఆధిక్యం అందించాడు. తొలి అర్ధ భాగంలో స్విట్జర్లాండ్‌కు కొన్ని అవకాశాలు వచ్చినా అర్జెంటీనా గోల్ కీపర్ ఎమిలియానో మార్టినెజ్ కీలక సేవ్‌లతో అడ్డుకున్నాడు. రెండో అర్ధభాగంలో స్విస్ జట్టు మెరుగైన ఆటతో 67వ నిమిషంలో డాన్ న్డోయే ద్వారా గోల్ చేసి సమం చేసింది. అయితే ఐదు నిమిషాలకే బ్రీల్ ఎంబోలో రెండోసారి ఎల్లో కార్డు అందుకున్నాడు. దీంతో అతడు మైదానాన్ని వీడగా, స్విట్జర్లాండ్ 10 మందితోనే పోరాటం కొనసాగించాల్సి వచ్చింది.

నిర్ణీత సమయంలో ఇరు జట్లు 1-1తో సమంగా నిలవడంతో మ్యాచ్ అదనపు సమయానికి వెళ్లింది. స్విస్ డిఫెన్స్‌ను ఛేదించేందుకు అర్జెంటీనా వరుస దాడులు చేసినా ఫలితం కనిపించలేదు. చివరకు 112వ నిమిషంలో జూలియన్ అల్వారెజ్ బాక్స్ వెలుపల నుంచి సంధించిన అద్భుత కర్లింగ్ షాట్ నేరుగా టాప్ కార్నర్‌లోకి దూసుకెళ్లడంతో అర్జెంటీనా ఆధిక్యంలోకి వెళ్లింది. చివరి క్షణాల్లో లౌటారో మార్టినెజ్ మరో గోల్ జోడించి 3-1తో విజయాన్ని ఖాయం చేశాడు. ఈ విజయంతో ప్రపంచ కప్‌లో అర్జెంటీనా వరుసగా 12 మ్యాచ్‌ల్లో అజేయంగా కొనసాగుతోంది. 1962లో బ్రెజిల్ తర్వాత వరుసగా రెండు ప్రపంచ కప్ టైటిళ్లు గెలిచిన జట్టుగా నిలవాలన్న లక్ష్యానికి రెండడుగుల దూరంలో నిలిచింది.

### గోల్ చేయని మెస్సి..

ఈ మ్యాచ్‌లో ఫుట్‌బాల్ దిగ్గజం మెస్సి ఒక్క గోల్ కూడా చేయలేకపోయాడు. దీంతో వరుస ప్రపంచ కప్ మ్యాచ్‌ల్లో గోల్ చేసిన తన పరంపరకు తెరదించాడు. అయితే మాక్ అలిస్టర్ తొలి గోల్‌కు అసిస్ట్ అందించడం ద్వారా ప్రపంచ కప్‌ల్లో తన మొత్తం అసిస్టుల సంఖ్యను 10కు చేర్చుకున్నాడు. గోల్డెన్ బూట్ రేసులో ఎనిమిది గోల్స్‌తో ఫ్రాన్స్ స్టార్ కిలియన్ ఎంబాపేతో కలిసి మెస్సి అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.

### మరో క్లాసిక్‌కు రంగం సిద్ధం


సెమీఫైనల్లో అర్జెంటీనా--ఇంగ్లండ్ మధ్య మరో ఆసక్తికర పోరుకు రంగం సిద్ధమైంది. ప్రపంచ కప్ చరిత్రలో ఈ రెండు జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లు ఎన్నో సంచలనాలకు వేదికయ్యాయి. 1986లో డిగో మారడోనా చేసిన 'హ్యాండ్ ఆఫ్ గాడ్' గోల్, అనంతరం అతడు నమోదు చేసిన అద్భుత సోలో గోల్ ఫుట్‌బాల్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయి. 1998 ప్రపంచ కప్‌లో అర్జెంటీనా పెనాల్టీల్లో గెలవగా, 2002లో ఇంగ్లండ్ ప్రతీకారం తీర్చుకుంది. ఇప్పుడు 2026 ప్రపంచకప్‌లో మరోసారి ఈ జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి.

## జ్యోతి సురేఖ బృందానికి రజతం

ఆర్చరీ ప్రపంచకప్ స్టేజ్-4 టోర్నమెంట్లో భారత మహిళల కాంపౌండ్ బృందానికి రజత పతకం దక్కింది. శనివారం జరిగిన ఫైనల్లో జ్యోతి సురేఖ, చికిత తానిపర్తి, ప్రీతిక ప్రదీప్‌తో కూడిన భారత్ 228-232తో కొలంబియా చేతిలో ఓడింది. తొలి సెట్లో 55-57తో వెనుకబడిన భారత్.. సగం పోటీ ముగిసేసరికి 113-117తో వెనుకంజలోనే ఉంది. ఆఖర్లో పుంజు కున్నా.. భారత్‌కు ఓటమి తప్పలేదు. ప్రీతిక ఖాతాలో మరో వ్యక్తిగత కాంస్యం కూడా చేరింది. కాంపౌండ్ సింగిల్స్ లో కాంస్య పోరులో ప్రీతిక 145-142తో ప్రపంచ 11వ ర్యాంకర్ హజల్ బరున్ (తుర్కియే)కి షాకిచ్చింది. మరోవైపు కీర్తి శర్మ రెండు పతకాలకు పోటీలో ఉంది. మహిళల రికర్వ్ సింగిల్స్ సెమీస్ చేరిన కీర్తి... మిక్స్‌డ్ టీమ్ ధీరజ్ బొమ్మదేవరతో కలిసి కాంస్యం కోసం పోటీపడనుంది.



చైతన్య రథం సినిమా
సోమవారం 13 జూలై 2026 X






# సమంత.. 100 కోట్ల బంగారం!

మా ఇంటి బంగారం సినిమాతో అగ్ర కథానాయిక సమంత సరికొత్త రికార్డు సృష్టించారు. ఆమె ప్రధాన పాత్రలో నందిని రెడ్డి దర్శకత్వం వహించిన ఈ సినిమాను సమంత భర్త రాజ్ నిడిమోరు నిర్మించాడు. ఇక ఎన్నో అంచనాల నడుమ జూన్ 19 న రిలీజ్ అయిన ఈ చిత్రం భారీ విజయాన్ని అందుకుంది. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విజయవంతంగా ప్రదర్శించబడుతూ రూ. 100 కోట్ల గ్రాస్ వసూళ్ల మైలురాయిని అధిగమించింది. తొలిరోజు నుంచే పాజిటివ్ టాక్ తెచ్చుకున్న ఈ మూవీ వసూళ్ల విషయంలోనూ రికార్డు సృష్టించింది. కథానాయిక ప్రాధాన్యమున్న చిత్రం ఈ మార్కును దాటడం ఇదే తొలిసారని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో చిత్ర బృందం సమంతకు సర్ ప్రైజ్ ఇచ్చింది. అందుకు సంబంధించిన వీడియోను ఇన్‌స్టాగ్రాం వేదికగా పంచుకున్నారు. అంతేకాదు. సినిమా విడుదలకు ముందు అందరూ నిరుత్సాహంగానే మాట్లాడారన్నారు.

### హీరోయిన్ సినిమా ఎవరు చూస్తారు..?

సినిమా విడుదలకు ముందు నా స్నేహితుడు ఒక ఎగ్జిబిటరు ఫోన్ చేశారు. 'మా ఇంటి బంగారం' గురించి మీరు ఏమనుకుంటున్నారు. ఎంత వసూళ్లు సాధిస్తుందని భావిస్తున్నారు' అని అడిగారు. దానికి అతను చాలా చులకనగా మాట్లాడారు. హీరోయిన్ ఓరియంటెడ్ సినిమాలు ఎవరు చూస్తారంటూ కొట్టి పారేశారు. ఈసినిమా విడుదలకు ముందు చాలా మందిలో ఉన్న అభిప్రాయమిది. అయితే సినిమా విడుదలైన తరువాత అందరూ అభిప్రాయం మార్చుకోవాల్సి వచ్చిందని సమంత అన్నారు

### శుభాకాంక్షలు చెప్పిన తారలు..

సమంత మూవీ రూ.100 కోట్లు రాబట్టడంపై సినీ తారలు సంతోషం వ్యక్తం చేశారు. కాజల్ అగర్వాల్, మృణాల్ ఠాకూర్, రకుల్ ప్రీత్ సింగ్, లక్ష్మి మంచు, దియా మీర్జా. సిరి హన్మంతు, నవదీప్ సహా పలువురు అభిమానులు సమంతకు శుభాకాంక్షలు చెబుతూ ఎమోజీలు పెట్టారు.

### 17 నుంచి ఓటీటీలో..

'మా ఇంటి బంగారం' సినిమా ఈ నెల 17 నుంచి జియో హాట్ స్టార్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ 'ఒక్కొక్కడిని కొడతాం చూడు ప్రేమతో అబ్బా.. అంటూ ఓటీటీ సంస్థ పేర్కొంది.

# నాలుగు పాత్రల్లో అల్లు అర్జున్!




అగ్ర నటుడు అల్లు అర్జున్ హీరోగా, దర్శకుడు అట్లీ తెరకెక్కిస్తున్న భారీ బడ్జెట్ మూవీ 'రాకా'. ప్రస్తుతం సెట్స్‌పై ఉన్న ప్రతిష్ఠాత్మక ఇండియన్ సినిమాల్లో ఇదీ ఒకటి. అయితే ఈ మూవీలో అల్లు అర్జున్ నాలుగు వేర్వేరు పాత్రలు పోషించనున్నట్లు సమాచారం. తాత, తండ్రి, ఇద్దరు కొడుకులుగా కనిపించనున్నారని టాక్. ఒకవేళ అదే నిజమైతే ఇది ఆయన సినీ కెరీర్లోనే ఫస్ట్ మల్టిపుల్ రోల్ సినిమాగా నిలుస్తుంది. ఈ మూవీలో మొదట అట్లీ డబుల్ రోల్ ప్లాన్ చేశారట. తండ్రి, తాత పాత్రలకు వేరే నటులను తీసుకోవాలనుకున్నారు. అయితే కథను పూర్తిగా విన్న అల్లు అర్జున్ ఆ నాలుగు పాత్రలను తానే చేయాలని ఆసక్తి వ్యక్తం చేశారట. మొదట్లో అట్లీకి సందేహం ఉన్నా, లుక్ టెస్ట్ తర్వాత ఇదే సినిమాకు ప్లస్ అవుతుందని భావించినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇక ఈ మూవీలో దీపికా పదుకొణె కథానాయిక. భారీ స్థాయి యాక్షన్, భావోద్వేగాలు, అత్యాధునిక విజువల్ ఎఫెక్ట్స్‌తో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు ఇప్పటికే అట్లీ వెల్లడించారు. ప్రపంచ సినీ ప్రేక్షకులు ఇప్పటివరకు చూడని స్థాయి విజువల్ అనుభూతిని అందించడమే లక్ష్యంగా చిత్రాన్ని రూపొందిస్తున్నామని ఆయన చెప్పిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ముంబైలో కీలక సన్నివేశాల చిత్రీకరణ జరుగుతోంది. 2027లో ఈ భారీ ప్రాజెక్ట్ ప్రపంచవ్యాప్తంగా పలు థియేటర్లలో విడుదల కానుంది.

# తమిళ హీరో ఆర్యపై చీటింగ్ కేసు



ఓ ఆర్థిక వివాదంలో తమిళ స్టార్ హీరో ఆర్య పేరు వినిపించడం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. తెలుగు ప్రేక్షకులకు సుపరిచితుడైన ఆర్యపై హైదరాబాద్‌లో చీటింగ్ కేసు నమోదు అయింది. ఓ సినిమా నిర్మాణానికి సంబంధించిన కెమెరా ఎక్విప్మెంట్ అద్దె చెల్లింపుల విషయంలో తలెత్తిన వివాదం ఈ కేసుకు కారణమైనట్లు తెలుస్తోంది. తమకు రావాల్సిన సుమారు రూ. 1.80 కోట్ల బకాయిలు ఇప్పటికీ చెల్లించలేదని ఆరోపిస్తూ తాహెర్ సినీ టెక్నిక్ సంస్థ.. పోలీసులను ఆశ్రయించింది. ఈ ఫిర్యాదు ఆధారంగా హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ పోలీసులు ఆర్యతో పాటు ఆయన నిర్మాణ బృందానికి చెందిన కొందరిపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు సమాచారం. పలుమార్లు బకాయిలు చెల్లించాలని కోరినా స్పందన రాలేదని, డబ్బుల రికవరీ కోసం తమ ప్రతినిధులు సంప్రదించిన సమయంలో హీరో ఆర్యతో పాటు నిర్మాత వినోద్, మరో సహాయకుడు కిషోర్ అనుచితంగా ప్రవర్తించారని, బెదిరింపులకు కూడా పాల్పడ్డారని తాహెర్ సినీ టెక్నిక్ యాజమాన్యం ఆరోపించింది. ఈ వ్యవహారంపై ప్రస్తుతం పోలీసులు ప్రాథమిక దర్యాప్తు చేపట్టినట్లు తెలుస్తోంది.

# సెప్టెంబర్ 24న 'ది ప్యారడైజ్'!



న్యాచురల్ స్టార్ నాని ప్రస్తుతం తన ఫోకస్ అంతా 'ది ప్యారడైజ్' మీద పెట్టిన విషయం తెల్సిందే. గత ఏడాది హిట్ 3 తో బ్లాక్ బస్టర్ హిట్ ను అందుకొన్న నాని.. గతంలో తనకు దసరా సినిమాతో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అందించిన శ్రీకాంత్ ఓదెలతో కలిసి ది ప్యారడైజ్ సినిమా చేస్తున్నాడు. మునుపెన్నడూ చూడని ఊర మాస్ నానిని ఈ సినిమాలో చూడబోతున్నామని ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్, సాంగ్ ద్వారా అర్ధమయ్యింది. అసలు అన్నీ అనుకున్నట్లుగా జరిగి ఉంటూ ప్యారడైజ్ సినిమా ఈ పాటికే విడుదలై ఉండేది. కానీ, అనుకోని కారణాల వలన ఈ సినిమా వాయిదాల మీద వాయిదాలు పడుతూ వస్తుంది. ఇక ఈ వరుస వాయిదాల తర్వాత నాని అభిమానులకు ఎట్టకేలకు ఒక గుడ్ న్యూస్ అందింది. ప్యారడైజ్ రిలీజ్ డేట్ లాక్ అయ్యిందని తెలుస్తోంది. అన్ని అడ్డంకులను దాటుకుని ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో థియేటర్లలోకి తీసుకురావడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. మళ్లీ ఎలాంటి ఆలస్యం జరగకూడదనే పట్టుదలతో చిత్రబృందం బుల్లెట్ వేగంతో పనులను పూర్తి చేస్తోంది. ఈసారి ఎలాగైనా అనుకున్న సమయానికే ప్రేక్షకులను పలకరించాలని, షెడ్యూల్‌లో ఎలాంటి మార్పులు ఉండకూడదని నిర్మాతలు ప్రతీ విషయంలోనూ పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారట.

నాని మార్క్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు సరికొత్త కథాంశంతో వస్తోన్న ది ప్యారడైజ్ సినిమాపై ఇప్పటికే ఇండస్ట్రీలోనూ, ప్రేక్షకులలోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక ఈ సినిమాలో నాని సరసన కయాదు లోహర్ నటిస్తోండగా.. మోహన్ బాబు విలన్ గా నటిస్తున్నాడు. త్వరలోనే ఒక స్పెషల్ వీడియోతో రిలీజ్ డేట్ ని యాడ్ చేసి రిలీజ్ చేయనున్నారట.

# మీ గొంతు ఎప్పటికీ సజీవమే..

**- ఎస్ జానకి మృతిపై త్రిష సంతాపం**

గాయని ఎస్ జానకి మృతి పట్ల నటి త్రిష సంతాపం వ్యక్తం చేశారు. తనకెరీర్లోని ఒక ప్రత్యేకమైన సినిమాలో జానకమ్మ పేరు పెట్టుకోవడం తనకు దక్కిన గొప్ప గౌరవమన్నారు. మిమ్మల్ని కలవడం, మీ ప్రేమను పొందడం నా అదృష్టం. మీ ఆప్యాయత, చిరునవ్వు ఎప్పటికీ మరువలేను. గొప్ప కళాకారులు అత్యంత సాధారణంగా ఉంటారని మీరు నిరూపించారు. మీ మధురమైన గొంతు ఎప్పటికీ సజీవంగానే ఉంటుంది. మిమ్మల్ని చాలా మిస్ అవుతున్నా జానకమ్మ.మీఆత్మకు శాంతి చేకూరాలి" అంటూ ఎమోషనల్ పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా '96' సినిమాలో జానకి నటించిన సన్నివేశాన్ని కూడా త్రిష పంచుకున్నారు. తమిళంలో క్లాసిక్ లవ్ స్టోరీగా నిలిచిన చిత్రం '96'. విజయ్ సేతుపతి, త్రిష ప్రధాన పాత్రల్లో నటించిన ఈచిత్రానికి ప్రేమ్‌కుమార్ దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో గాయని ఎస్.జానకి ఒక ప్రత్యేక పాత్రలో నటించారు. అయితే, థియేటర్లలో విడుదలయ్యే ముందు నిడివి కారణంగా సినిమాలో ఆ సన్నివేశాన్ని తొలగించారు. ఆ తర్వాత చిత్రబృందం ఈ డిలీటెడ్ సీన్‌ను అధికారికంగా విడుదల చేసింది.

# నీ పని నువ్వు చూసుకో...

**- ప్రకాష్‌రాజ్‌కు బండ్ల గణేష్ కౌంటర్**

నటుడు ప్రకాష్‌రాజ్‌పై నిర్మాత, నటుడు బండ్ల గణేష్ మరోసారి తనదైన శైలిలో ఫైర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. నీ పని నువ్వు చూసుకో.. తెలుగు ప్రజలకు నీ సర్టిఫికెట్లు అవసరం లేదంటూ ప్రకాష్ రాజ్‌ను ఉద్దేశించి బండ్ల గణేష్ చేసిన ట్వీట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. అంతకు ముందు ప్రకాష్ రాజ్ 'దిగజారండి, దిగజారండి,దిగజారుతూనే ఉండండి' అంటూ ఓ వీడియోను షేర్ చేశారు. ఇటీవల అరెస్ట్ అయిన యూట్యూబర్ రావణ్ విషయంలో ఏపీ ప్రభుత్వ తీరును విమర్శిస్తూ మొదటి నుంచి ప్రకాష్ రాజ్ ఇదే తరహా మాటలతో వీడియోలు చేస్తూఉన్న విషయం తెలిసిందే. రావణ్‌పై ఉపా కేసు నమోదైన తర్వాత ఆయన వీడియోలుచేయడంలో కొంతగ్యాప్ ఇచ్చారు. దీంతో ప్రకాష్‌రాజ్ భయపడి పోయాడంటూ కొందరు చేస్తున్న కామెంట్స్‌ని దృష్టిలో పెట్టుకుని.. ఈ రోజు ఆయన ఆదివారం వీడియోను సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు. దీనికి బండ్ల గణేష్ మరోసారి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.



"ప్రకాశ్‌రాయ్ అలియాస్ ప్రకాష్‌రాజ్.. నీకు స్క్రిప్ట్ ఎవరు ఇస్తే వాళ్లకే అనుగుణంగా డైలాగులు చెబుతావు. అకౌంట్‌లో డబ్బులుపడితే నీస్టాండ్ కూడా మారిపోతుంది. అందుకే నిన్ను చాలామంది 'ఎనీ టైమ్ మనీ' అంటున్నారు. తెలుగు ప్రజలు అమాయకులు కాదు. ఎవరు నిజాయితీగా మాట్లాడుతున్నారు, ఎవరు ప్రత్యేక అజెండాతో మాట్లాడుతున్నారు అనేది వారికి బాగా తెలుసు. కాబట్టి నీ పని నువ్వు చూసుకో. తెలుగు ప్రజలకు నీ సర్టిఫికెట్లు అవసరం లేదు" అంటూ బండ్ల గణేష్ చేసిన ట్వీట్‌కు.. భలే ఇచ్చావ్ అన్నా అంటూ నెటిజన్లు కొందరు సపోర్ట్ చేస్తున్నారు.